SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 332

విజయవాడ, బుధవారం 6—3—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
క్రొత్తశీర్షికలతో, వ్యంగ్యచిత్రాలతో
తాజాసినీవార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం ఒక్కచదువుచున్నారా?

కేంద్రసిబ్బందికిమరో వేతనసంఘ నియామకం ఇప్పట్లో అసాధ్యం

రాజ్యసభలో మొరార్జీ ప్రకటన

ధరల పెరుగుదలవల్ల బాధపడేజనం చాలామంది ఉన్నారని ఉప ప్రధాని జవాబు

న్యూఢిల్లీ, మార్చి 5: కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వేతనాలను సవరించటానికై మూడవ వేతన సంఘాన్ని నియమించాలంటూ రాజ్యసభలో కొందరు సభ్యులు చేసిన విజ్ఞప్తిని ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ తిరస్కరించారు.

కొంతకాలం వరకు మూడవ వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించే ప్రశ్నే లేదని శ్రీ దేశాయ్ అన్నారు.

పెరిగిపోయిన జీవన వ్యయానికి తగినట్లుగా ఉద్యోగులకు జీతభత్యాలు లభించనందున, రెండవ వేతన సంఘాన్ని 11 సంవత్సరాల క్రితం నియమించినదృష్ట్యా మరొక వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించ గలరా అని శ్రీ టి. వి. ఆనందన్, శ్రీ డి.తెంగరీ, శ్రీ నిరేన్ ఘోష్‌లు ప్రశ్నించారు.

పెరిగిన జీవన వ్యయానికి సరిపోయినంతగా జీత భత్యాలను పెంచటం నిధుల కొరత దృష్ట్యా అసాధ్యం కాబట్టి ఆ విధంగా చేయటం ప్రభుత్వ విధానం కాదనీ, జీవన వ్యయానికి సరిపోయినంతగా అదాయంలేని ప్రజలు ప్రభుత్వోద్యోగుల కంటే హెచ్చుగా ఎందరో వున్నారనీ ఉపప్రధాని అన్నారు.

ఉద్యోగుల మధ్యన పరస్పరంగా జీత భత్యాల సరిపోలికలు పుంజుకావడం శేరా అని శ్రీ ఆనందన్ ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు తాము పొందుతున్న జీతానికి సక్రమంగానే పని చేయవలసి వుంటుందని శ్రీ దేశాయ్ అన్నారు. ప్రభుత్వం పట్ల ఉద్యోగులు పూర్తి సానుభూతిలోను విశ్వాసంతోను వున్నారని కూడ ఉపప్రధాని అన్నారు.

మొదటి వేతన నిర్ణాయక సంఘం నియమించిన అనంతరం 11 సంవత్సరాలకు 1959 లో రెండవ వేతన సంఘం నియమింపబడిన దృష్ట్యా మూడవ వేతన సంఘం యీ సంవత్సరం నియమింపబడగలదని పుద్యోగులు భావిస్తున్నారు. గదా అని శ్రీ అరోరా ప్రశ్నించార్న.

ఈ విషయాన్ని ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదనీ, ఈ అంశాలతో పాటు యితర అంశాలను కూడా పరిశీలిస్తున్నదనీ శ్రీ దేశాయ్ అన్నారు. మొదటి వేతన సంఘం తరువాత 11 సంవత్సరాలకొరెండవ వేతన సంఘం నియమించటం వలనిటువంటి సాంప్రదాయమూ ఏర్పడలేదు. మూడవ వేతన సంఘాన్ని 29 సంవత్సరాల తరువాత అయినా నియమించవచ్చునని శ్రీ దేశాయ్ అన్నారు.

అంతకు ముందు శ్రీ జగత్‌నారాయణ ప్రశ్నకు ఉపప్రధాని శ్రీ జగన్నాథపహాడియా సమాధానం చెబుతూ ప్రస్తుత పుద్యోగులు 1959 జూలై నెలలో నిర్ణయించిన యింక్రిమెంటు రేటు ప్రకారమే యింక్రిమెంటులన్న పొందుతున్నట్లు పేర్కొన్నారు. రూపాయి కొనుగోలువిలువ 1959 నుండి 1967 వరకు సుమారు 41.6 శాతం తగ్గిపోయింది జీతాల స్కేళ్లను యీ సారి నియమింపబడే వేతన సంఘం జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది. అని ఉపమంత్రి పేర్కొన్నారు.

కరీంగంజ్ వద్ద పోలీసు కాల్పులు

షిల్లాంగ్, మార్చి 5: కరీంగంజ్ నగరం పరిమేరలో, 20 దుకాణాలు దగ్ధం చేసిన గుంపులపై పోలీసులు కాల్పులు చేశారని బెల్లాబజార్ అనే చోట యిది జరిగింది అని ముఖ్యమంత్రి చాలిహా అస్సాం అసెంబ్లీలో ప్రకటించారు.

వ్యక్తుల రాబడిపన్ను రాయితీ పరిమితి పెంపునకు సూచన

భూతలింగం సంఘంసిఫారసు అన్నిరకాల ఉత్పత్తులపైనా 10శాతం ఎక్సైజుసుంకం

న్యూఢిల్లీ, మార్చి 5: వ్యక్తులకు, హిందూ ఉమ్మడి కుటుంబాలకు ఆదాయపుపన్ను విషయంలో రాయితీ యిచ్చే ఆదాయ పరిమితిని చెప్పుకోదగ్గంతగా పెంచాలని, పన్నుల వ్యవస్థ సమీక్షకై ఏర్పడిన భూతలింగం సంఘం సిఫార్సు చేసింది.

వ్యక్తిగత ఆదాయాల విషయంలో 7,500 రూపాయలు, హిందూ ఉమ్మడి కుటుంబాల ఆదాయం విషయంలో 11వేల రూపాయలు పన్ను మినహాయింపు కొత్త పరిమితులుగా ఉండాలని ఈ సంఘం ప్రతిపాదించింది. ప్రస్తుతం వ్యక్తిగత ఆదాయం విషయంలో 4వేల రూపాయలు, ఉమ్మడికుటుంబాల విషయంలో 7వేల రూపాయలు పన్నువిధింపు మినహాయింపు పరిమితులుగా ఉంటున్నాయి.

ప్రస్తుతంవున్న ఎక్సైజుతెలేస్థానే అయిదు సంవత్సరాలకు అన్ని ఉత్పత్తులపైనా 10 శాతం సాధారణ ఎక్సైజుసుంకాన్ని ప్రవేశపెట్టాలనికూడా ఈ సంఘం సూచించింది.

శ్రీ భూతలింగం సంఘం నివేదికను ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ దేశ పార్లమెంటు ఉభయసభలో ప్రవేశపెట్టారు.

రాజ్యాంగం ప్రకారం కేంద్రానికి ఎక్సైజు సుంకం విధించే అధికారంవున్నా ప్రతి ఉత్పత్తి విభాగంపైన సాధారణ ఎక్సైజు సుంకం విధించాలని భూతలింగం సంఘం సిఫార్సు చేసింది. ప్రస్తుతం వున్న సుంకాలు కొనసాగిస్తూనే, 5 సంవత్సరాలకాలంలో అన్ని యితర సుంకాల స్థానంలో సాధారణ సుంకం ప్రవేశపెట్టాలని, దానివల్ల మొదట్లో 115 కోట్ల రూపాయల రాబడివుండగలదని భూతలింగం సంఘం పేర్కొన్నది.

ప్రత్యక్ష పన్నుల విషయంలో డెవిడెండ్లపై పన్నును రద్దు చేయాలని నివేదిక సిఫార్సు చేసింది. (దీన్ని బడ్జెట్‌లో ఈవరకే అమలు పరచడం జరిగింది.) దేశీయ కంపెనీ అన్నింటికి ఒకరేటు అవలంబించాలని కూడా సంఘం సిఫార్సు చేసింది.

పన్నుల మదింపు పథకాలను ప్రస్తావిస్తూ, ప్రత్యక్షపన్నుల మదింపు సంవత్సరం అన్నింటా జూలై మొదటితేదిన ప్రారంభంకావాలని నివేదిక సూచించింది.

ఈ సిఫార్సులవల్ల కేంద్ర పన్నులవ్యవస్థ కొంత సూక్ష్మంగా, మరింత శాస్త్రీయంగా, సుస్థిరంగా తయారవుతుంది, అయితే భారత్ వాంచిస్తున్న ఆధునిక సమాజానికి అవసరమైన మరుల్లిక సంస్కరణకు ఈ సిఫార్సులవల్ల దోహదమేమి జరగదని నివేదిక పేర్కొన్నది.

ద్రవ్యవిధానంలోని ప్రధానమైన నవరికరాలలో పన్నులవిధింపు ఒకటైనప్పటికీ, అతిస్వల్పరంగా, విచక్షణారహితంగా ఉపయోగిస్తే ఈ పరికరం ఎద్దుబారిపోతుందనినివేదిక వివరించింది.

అభివృద్ధిపై వనరుల సమీకరణకు పన్నులు వేయడం ప్రధానమార్గం అయినప్పటికీ, పొదుపునకు సమాజాన్ని ప్రోత్సహించి, ఆ మొత్తాలను సమీకరించడం కూడా ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నదని నివేదిక పేర్కొన్నది.

పన్ను విధింపు విషయంలో వ్యక్తిగత ఆదాయాలు, హిందూ ఉమ్మడి కుటుంబ ఆదాయాల పరిమితులను పెంచడంవల్ల 7 నుంచి 8కోట్ల రూపాయలవరకు ప్రభుత్వ ఆదాయం తగ్గవచ్చు.

ప్రస్తుతంవున్న క్రమ క్రమంగాఆదాయపు రేట్లు పెంచేపద్ధతి సంక్లిష్టకరంగావున్నందున దీని కొనసాగింపువల్ల 7,500నుంచి 10వేల రూపాయల ఆదాయంవున్నవారికి మొత్తం బదిలీపై 7.5శాతం పన్ను విధించాలని సిఫార్సు చేయబడింది. మొత్తం ఆదాయం పదివేల రూపాయలకుమించినప్పుడు 750 రూపాయలు, 10వేలపైన వున్న

(మిగతా 3 వ పేజీలో)

శ్రీకాకుళంఏజెన్సీలోవంతెనల విధ్వంసానికి సన్నాహం

కమ్యూనిస్టు గిరిజన ఉద్యమంలో ద్వితీయఘట్టం: పెదగరిజ గ్రామంలో పోలీసు కాల్పులు: ఇద్దరు గిరిజనుల మృతి

(స్వకీయ విలేఖరి) విశాఖపట్టణం, మార్చి 5:

పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలోనికి పోలీసులు ప్రవేశించకుండా నిరోధించేందుకుగాను భద్రగిరి సమితి మున్నగు ప్రదేశాలకు వెళ్ళే త్రోవలో గల వంతెనలను, కల్వర్టులను ధ్వంసంచేసే కార్యక్రమాన్ని అతివాదకమ్యూనిస్టు గిరిజనులు ప్రారంభించవచ్చునని ఈ ప్రాంతాలలో పర్యటించిన సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

ఎల్విన్‌పేట పోలీసుస్టేషన్ పరిధులులోని పెదకలిజ గ్రామంలో సుమారు వేయిమంది గిరిజనుల మూకపై నిన్న పోలీసులు కాల్పులు జరపగా, ఇద్దరు గిరిజనులు చనిపోయారు; మరొకరు గాయపడ్డారు.

పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో అనేక దోపిడీలు చేసిన గిరిజనులను అరెస్టు చేయడానికి, దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకొనడానికి పోలీసు పార్టీ ఒకటి నిన్న యీ గ్రామం వెళ్ళింది.

వెయ్యిమంది గిరిజనులు అతివాద కమ్యూనిస్టు పార్టీ జెండాలు పట్టుకొని, బాణాలతోను, మామూలు తుపాకులతోను పోలీసులను ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. అప్పుడు పోలీసులు కాల్పులు జరిపారు. ఇందువల్ల ఇద్దరు గిరిజనులు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు.

ఈ సంఘటనను గురించి యింతకు మించిన వివరాలు ఏమీ తెలియలేదు.

ఈ ప్రాంతంలోకి పోలీసు ప్రాంతాలనుంచి వచ్చిన వారిని అడ్డుకున్న గిరిజనులు వీరోచితమైన పోరాటం సాగించారు. పోలీసులు తమ ఆయుధాలతో కాల్పులు జరిపారు. ఇందువల్ల ఇద్దరు గిరిజనులు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనలు జరిగిన ప్రాంతాలలో తుంపులు కత్తిరించి వేయడం తదితరచర్యలు కనుపించాయి. 70 ఉన్నాయి. పోలీసులు బలమైన రక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో అ సాయభాములను సంపాదించిన వెల్కిడి ప్రాంతం వారిని వెడల గొట్టడానికి గిరిజనులు ఫిబ్రవరి ఆఖరు వారంనుంచి దాడులు ప్రారంభించారు. ఇది గిరిజనుల మొదటి దశ ఉద్యమం.

వీరి రెండవ దశ కార్యక్రమంలో భద్రగిరి సమితి మున్నగు ఏజన్సీ ప్రాంతాలలోని వంతెనలను, కల్వర్టులను వారు ధ్వంసం చేయనున్నారని, యీ కార్యక్రమంకూడా వారు ప్రారంభించ వచ్చునని యీ ప్రాంతంలో పర్యటించిన సీనియర్ అధికారి వెల్లడి ప్రాంతాలు, ఇతర ప్రాంతాలు నుంచి వచ్చిన వారిని అడ్డుకున్న గిరిజనులు వీరోచిత్రమైన పోరాటం సాగించారు. పోలీసులు తమ ఆయుధాలతో కాల్పులు జరిపారు. ఇందువల్ల ఇద్దరు గిరిజనులు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనలు జరిగిన ప్రాంతాలలో తుంపులు కత్తిరించి వేయడం తదితర చర్యలు కనుపించాయి. 70 ఉన్నాయి. పోలీసులు బలమైన రక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో అక్కడినుంచి పోలీసులు జరపడానికి సన్నాహాలు అవుతున్నాయి అన్నారు. రాత్రివేళ చీకట్లు వల్ల పోలీసులకు కొంత ఎక్కువగా కలుగవచ్చు.

—:o:—

కేప్‌కెనెడీ, మార్చి 5: మార్చి నుంచి నెరుగు తున్న రేడియేషన్ దంపై 25 రకాల పరిశోధనలు జరిపేందుకు లక్ష్య లేబరేటరీని అమెరికా నిన్న లోనికి పంపింది.

పూనాలో తీవ్ర భూకంపం

పూనా, మార్చి 5: నేటి తెల్లవారు రూమున 3 గంటలకు యిక్కడ చెప్పుకోదగ్గంత తీవ్రమైన భూకంపం సంభవించింది. రెండు గంటల తర్వాత కొంచెం తక్కువ తీవ్రతతో భూమి కంపించింది. వాతావరణశాఖ ఈ భూకంపాల తీవ్రతను అంచనా వేస్తున్నది.

సతారా, కరద్ ఆ పరిసర ప్రాంతాలలో కూడా నేటి తెల్లవారు రూమున 3 గంటలకు భూకంపం తాకిడి తగిలినట్లు యిక్కడికి సమాచారం అందింది.

నష్టం కలిగి నట్లేమీ తెలియరాలేదు. బొంబాయిలోని కొలాబా పరిశోధనాలయంలో నేటి ఉదయం 7—40 గంటల వరకూ అంతమైన 24 గంటల్లో మూడు భూకంపాలు రికారు అయినవి.

కొయినానగర్‌లో భూకంపం

యు. ఎస్. ఐ. వార్తాసంస్థ యిలా తెలియ జేస్తున్నది. నేటి ఉదయం కొయినా నగర్, సతారా, పూనా, కరద్‌లలో భూకంపం వించగా ప్రజలు హటాహటిన తమ యిళ్లు విడచి బయటకు వచ్చారు.

కొయినానగర్ ఈ భూకంపాల కేంద్రంగా గోచరిస్తున్నది.

హైదరాబాద్‌లో భూకంపం

నేటి ఉదయం 3—09 నిముషాలకు "స్వల్పభూకంపం" సంభవించినట్లు హైదరాబాద్‌లోనిమియా వాతావరణ పరిశోధనా కేంద్రంలో నమోదయింది.

శాంతిభద్రతలరక్షణలో పోలీసుశాఖవైఫల్యం

శాసనసభలో ఆందోళన: కాంగ్రెస్ కమ్యూనిస్టు సభ్యుల పరస్పర విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాదు, మార్చి 5:

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ సక్రమంగా జరుగడం లేదని నేడు రాష్ట్ర శాసనసభలో అన్ని పక్షాలసభ్యులూ ఆందోళన వెలిబుచ్చుతూ పోలీసు శాఖను మరింత కట్టుదిట్టంగా నిర్వహించకపోతే పరిస్థితులు విషమించగలవని గట్టిగా హెచ్చరించారు.

పట్టణాలకంటే గ్రామాలలో దొంగతనాలు, బాటీలు, హత్యలు, సొదరైన దుర్మార్గ చర్యలు పెద్దయెత్తున జరుగుతున్నవనే అభిప్రాయాన్ని సభ్యులు తమ ప్రసంగాలలో కలుగజేశారు. ఈ అశాంతికారణాలుగాఅతివాద కమ్యూనిస్టులను కాంగ్రెసుసభ్యులు, కాంగ్రెస్ వారేనని అతివాదకమ్యూనిస్టులు నిశితంగా విమర్శించుకొనగా, కారకులుఎవరైనప్పటికీపోలీసులు మాత్రం శాంతి భద్రతలను పరిరక్షించటంలో విఫలమైనారనే విషయం సభ్యుల ప్రసంగాలలో విదితమైనది.

పోలీసు శాఖ యీ విధంగా విఫలం కావడానికి కానిస్టేబుల్సు, ఇన్‌స్పెక్టర్లు, పంటి క్రింది స్థాయి ప్రభుత్వోద్యోగులు చాలి చాలని వేతనాలలో హీనమైన జీవితాన్ని గడుపుతూఉండటమే కారణమని పలువురు సభ్యులు వ్యక్తం చేశారు. పోలీసు ఉద్యోగులు తమ విధులను ఆత్మ విశ్వాసంలోనూ, చిత్తశుద్ధిలోనూ, నీతి నిజాయితీలతోనూ నిర్వహించాలంటే వారికి వేతనాలు నేటి జీవన పరిస్థితులకు అనుగుణంగా కనీస పరిమాణంలోనైనా వినా పనితి, రవాణాసౌకర్యాలువంటి ఏర్పాట్లు సక్రమమే చెయ్యటం అవసరమని వారు నిర్మొహమాటి ప్రాదుర్భావికివచ్చారు.

పోలీసు శాఖలో పుష్కలాధికారులలో నిరాశాయితోపేస్తున్నదని శ్రీ కె. అచ్యుతరెడ్డి (కాంగ్రెస్) తీవ్ర విమర్శ చేశారు. ఈ అధికారులు ప్రజాసేవకంటే తమ యొక్క ప్రయోజనాలకు ప్రాధాన్యత యిచ్చి వ్యవహారాలలోనే మునిగి తేలుతూ నాటిలో తమ క్రింద పనిచేసే సిబ్బందిని సరాసరి పూర్తిగా పనియోగించుకుంటున్నారని ఆరోపించారు. పై అధికారులు పోలీసు సిబ్బందిని ఈ సమస్యలు ప్రయోజనాలకు పూర్తి యోగించుకొనేస్థితిలో పోలీసు శాఖ కార్యకలాపాలకు సిబ్బంది సరిపోగలదని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పుడు సిబ్బందిని పెంచవలసిన అవసరం కూడా వుండదని అన్నారు.

అవినీతి నిరోధక శాఖను గూర్చి మాట్లాడుతూ ఈ శాఖలో అవినీతి, లంచగొండితనం

(మిగతా 3 వ పేజీలో)

సభాపతి అనుమతి లేని వాటి ప్రస్తావన

సభాపతి రూలింగ్

న్యూఢిల్లీ, మార్చి 5: సభాపతికి ముందుగా తెలియజేయని, సభాపతినుండి ముందుగా అనుమతి పొందని అంశాలను సభ్యులెవరూ సభలో లేవనెత్తరాదని నేడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో సభాపతి శ్రీ సంజీవరెడ్డి రూలింగ్ యిచ్చారు.

కచ్ అవార్డుపై: అంతర్జాతీయ కోర్టు పనిలేదు—"స్వరణ్‌సింగ్"

న్యూఢిల్లీ, మార్చి 5: కచ్ అవార్డుమీద అంతర్జాతీయ న్యాయస్థానానికి వెళ్ళటం మనేది అర్థంలేనిదని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు విస్పష్టంగా చెప్పారు.

కచ్ అవార్డుపై రెండు రోజుల చర్చలో శ్రీ స్వరణ్‌సింగ్ జోక్యం కల్పించుకునిరక్షణ మంత్రి కచ్ అవార్డును అంతర్జాతీయ న్యాయస్థానానికి తీసుకునివెళ్లడం మరింత అనుకూలం తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు.

స్టేట్ బ్యాంకు డిపాజిట్లు

1967 లో 9 శాతం పెరుగుదల

బొంబాయి, మార్చి 5: 1967లో స్టేట్ బ్యాంకు డిపాజిట్లు లోమ్మది శాతానికి, అనగా 70.6 కోట్లు పెరిగాయి. దీనితో మొత్తం డిపాజిట్లు 887.4 కోట్లు అయినట్లు బ్యాంకు వార్షిక నివేదికలో వెల్లడించబడింది. అయితే మిగతా వాణిజ్య బ్యాంకు డిపాజిట్లు పదిశాతం పెరిగినట్లు తెలిపారు.

స్టేట్‌బ్యాంకు పరిశ్రామికరంగానికిచ్చిన అప్పులు 1967లో 16 శాతానికిపెరిగాయి.

తప్పక చూడండి!
మోహినిని
మించు అభినయ
నాట్యాలతో మాపమ్మా
ప్రేమకే కొను కివ్వమ్మా
అనుభవించు రాజా అనుభవించు

నాజీవితం ఒక విచిత్రమైనది - తల్లిపేరిసేను సవతి తల్లి ప్రేమ నోచు కొన్నాను - తమ్మునికి కష్టం కలిగితే సవతి తల్లి బాధ పడవచ్చు - దేశంకొరకు ప్రేయసిని వదలుకొన్నాను - చివరికి తమ్మునికొరకు నాసర్వస్వం అంకితం చేయగలిగాను - కాని పదవిరాగానే తమ్మునికి అధర్మప్రవర్తనను చూడవేక సరియైన మార్గంలోపెట్టడానికి నేను పడిన క్రమ - చిత్రంలో చూడండి —
అమరసింహా
విజయసారథి వారి
వీరపూజ



శేషాద్రి శేఖర రమణి
అని పెట్టుకుంటున్న పేటి చిత్రం!
కన్నతండ్రిని వదిలించి
పాతాళగంగను సాదించి
ఇంద్రుని ఓడించిన
శక్తిమోహినిగాథ!
సతీ అరుంధతి
నిర్మాత జి. కృష్ణారెడ్డి
దర్శకత్వం కె.విశ్వనందనరావు

మార్చి 9 న ఉదయం 10 టతో ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదలవుతుంది!
మధురమైన పాటలూ-
మృదువైన మాటలూ-
మనోహరమైన దృశ్యాలతో
మిమ్ము అడుగడుగునా
ఆహ్లాద పరిచే సాంఘిక చిత్రం.
ఆజేమ్ ఆర్ట్సు వారి...
తల్లిప్రేమ
నిర్మాత M. ఆజేమ్. దర్శకత్వం శ్రీకాంత్
[పూర్తి రికార్డ్]

గుడివాడ మునిసిపాలిటీ

ప్రకటన

రత్నాబిల్డింగ్సు నందలి షాపుల నెం 1 నుండి 18 వరకున్నూ, శ్రీ పొట్టి శ్రీరాముల మున్సిపల్ హయ్యరు సెకండరీ స్కూలు వద్దనున్న షాపు నెం 1, 5, 6, లున్నూ మరియు ఆంధ్రకేసరి ప్రకాశంమునిసిపల్ మార్కెట్‌లోని షాపులనెం. 1,5,6,7,8 లుగల మున్సిపల్ షాపులను తే: 1—4—68 తేదీ నుండి తే: 31—3—73 వరకు అద్దెకు పుచ్చుకొను హక్కుయొక్క గుత్తలను తే: 18-3-68 ఉదయం 9—00 గంటలకు గుడివాడ పురపాలక సంఘ కార్యాలయమున శక్రటరీ గారిచే గాని లేక వారిచే నియమింపబడిన వారిచేగాని బహిరంగముగ వేలము వేయబడును. గాన పాటదారులు సకల వేలము పాటలో పాల్గొన వలసినదిగా కోరబడ్డారు.

పాటదారులను ఆఫీసు నుండి ఆఫీసు పని వేయు కాలములో ఉచితముగ పొందవచ్చును.

(సం.) వై. వి. సుబ్బారావు,
గుడివాడ 2-3-68 } శక్రటరీ.

తప్పిపోయినది

ఏనుమరియమ్మ, వయస్సు 4సం. నలుపు బొద్దుగా రెండుజడలతోఉండును. 1-3-68 తేదీ సాయంత్రం 5—30 గంటలకు గుంటూరు శ్రీనివాసరావు పేటలో తప్పిపోయినది. ఆ అమ్మాయిని మాకు అప్పజెప్పిన వారికి రు: 116లు బహుమానం యివ్వబడును. గోరా సుబ్బారావు,
కొరినపాడు, గుంటూరు తాలూకా.

ఇంకొల్లు గ్రామపంచాయతి

సవరణ

4—3—68ఆంధ్రపత్రికలో ప్రకటించిన పై పంచాయితీ తాలూకా చెందిన నోటీసులో టెండర్లను 12—3—1968 సా:4 గంటల వరకు తీసుకొని అదే రోజు సా: 4 గంటలకు తెరవబడునని సవరణ చేసుకొనగలరు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నాయుడుపేట గ్రామ పంచాయతి-టెండరునోటీసు

నెల్లూరుజిల్లా, నాయుడుపేట గ్రామపంచాయతికి చెందిన ఈ దిగువ తెలిపి యున్న పనులకుగాను సీలువేసిన టెండర్లు 16—3—68 తేది సాయంకాలము 4 గం. వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అధికారము పొందిన వారిచేగాని తీసుకొనబడును. అదే తేదీన సాయంకాలము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. డిపాజిట్టు మొత్తము ముందుగా ఈ ఆఫీసుకు చెల్లించి రశీదుపొంది, ఆ రశీదును టెండరు ఫారమునకు జతపరచి పంపవలెను. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

క్రమ సం.	పని యొక్క పేరు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన డిపాజిట్టు	పనిపూర్తి చేయు వలసిన కాలం
		రు.	రు.	
1.	గాంధి మందిరంనుండి హిందూ శ్మశానం వరకు (పాతవెంకటగిరిరోడ్డు) యున్న రోడ్డుకు స్పెషల్ రిపేర్లు చేయుట.	5,000/—	250/-	30-9-68
2.	బ్లాక్ టాప్ రోడ్డు 71/6 పూతల పట్టు వాయుడుపేట రోడ్డు నుండి నాయుడుపేట హరిజనపాలెం వై 0, 0నుండి 0/4వరకు వేయుట.	20,000/—	1,000/—	,,
3.	సిమెంటురోడ్డు పోలిసుస్టేషన్ నుండి చేపల మార్కెట్టు వరకు వేయుట.	20,000/—	1,000/—	,,

నాయుడుపేట గ్రామ పంచాయతి
తే: 29—2—1968 } (సం.) పి. రామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

విజయవాడ మునిసిపాలిటి

ప్రకటన

కుమ్మరికుంట మురికివాడలో రు. 2,23,100/—లతో అభివృద్ధి పథకము రు. 1,39,437 లను ప్రభుత్వమునుండి ఈ ఏడాది ఋణము గ్రహించుటకుగాను [illegible] కౌన్సిల్ ప్రతిపాదించినది. కావున పదర పథకమునకై ప్రభుత్వమునుంచి [illegible] విజయవాడ, పొరుగువారికైనను ఆక్షేపణలున్నచో [illegible] ఒక వారము రోజులు సదరు ఆక్షేపణలు దాఖలు [illegible] ఆక్షేపణలన్నియు విజయవాడ మునిసిపాలిటీ [illegible] సంపవలెను. పై గడువు తర్వాత దాఖలగు ఆక్షేపణలు పరిశీలించరు.

అనుబంధము

విజయవాడ మునిసిపాలిటీయొక్క అప్పు దరఖాస్తు

[illegible] ఋణము కావలసి యున్నది.

1.	పూర్తి పనికి అంచనా లేక అప్పు మొత్తము నుంచి నిర్వహించదలచిన పనిలో భాగము.	రు. 2,23,100/—
2.	అప్పు తీసుకొనదలచిన మొత్తం.	రు. 1,39,437/—
3.	ఏ సెక్యూరిటీ ఫండుమీద ఋణము గ్రహించదలచినది.	మునిసిపాలిటి సాధారణ ఫండ్.
4.	ఏ చట్టముక్రింద సదరు ఫండు విధించబడినది, తీసుకున్నది లేక వున్నది.	కౌన్సిల్ రిజల్యూషన్ నెం. 231 తేది 2—3—'68.
5.	ఏ తేదీలోగా అప్పు తీసుకొనదలచినది.	31—3—1968.
6.	ఏ వడ్డీ రేటుపై అప్పు తీసుకొనదలచినది.	సాధారణ షరతుల ననుసరించి.
7.	ఎన్ని వాయిదాలలో అప్పు తీసుకొనునది, తిరిగి చెల్లించే విధానము.	సాధారణ షరతుల ననుసరించి.
8.	స్థానిక సంస్థయొక్క ఆర్థిక పరిస్థితి.	ఆర్థిక పద్దులు జతపర్చబడినవి.

మునిసిపల్ ఆఫీసు, విజయవాడ,
తే: 2—3—1968. } (సం.) కె. మాధవరావు,
సెక్రటరి అండ్ స్పెషల్ ఆఫీసరు.

విజయవాడ మునిసిపాలిటి

ప్రకటన

కుమ్మరికుంట మురికివాడను రు. 3,26,600/—లతో అభివృద్ధి పథకము [illegible]గాను రు2,04,125లను ప్రభుత్వమునుండి ఈఏడాదిఋణము గ్రహించుటకుగానువిజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ప్రతిపాదించినది. కావున పదర పథకమునకై ప్రభుత్వమునుంచి ఋణము గ్రహించు విషయమై విజయవాడ పొరుగువారికైనను ఆక్షేపణలున్నచో, ఈ నోటీసేషను ప్రకటించిన తేదినుంచి ఒక వారము రోజులు సదరు ఆక్షేపణలు దాఖలు చేయుటకు గడువు యీయబడినది. ఆక్షేపణలన్నియు విజయవాడ మునిసిపాలిటీ సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు వారిపేరన పంపవలెను. పై గడువు తర్వాత దాఖలగు ఆక్షేపణలు పరిశీలించరు.

అనుబంధము

విజయవాడ మునిసిపాలిటీయొక్క అప్పు దరఖాస్తు

1.	ఏ అవసర నిమిత్తము ఋణము కావలసి యున్నది.	కుమ్మరికుంట మురికివాడ అభివృద్ధి పథకమునకు.
2.	పూర్తి పనికి అంచనా లేక అప్పు మొత్తము నుంచి నిర్వహించదలచిన పనిలో భాగము.	రు. 2,23,100/—
3.	అప్పు తీసుకొనదలచిన మొత్తం.	రు. 2,04,125 —
4.	ఏ సెక్యూరిటీ ఫండుమీద ఋణము గ్రహించదలచినది.	మునిసిపాలిటి సాధారణ ఫండ్.
5.	ఏ చట్టముక్రింద సదరు ఫండు విధించబడినది, తీసుకున్నది లేక వున్నది.	కౌన్సిల్ రిజల్యూషన్ నెం. 236 తేది 2—3—'68.
6.	ఏ తేదీలోగా అప్పు తీసుకొనదలచినది.	31—3—1968.
7.	ఏ వడ్డీ రేటుపై అప్పు తీసుకొనదలచినది.	సాధారణ షరతుల ననుసరించి.
8.	ఎన్ని వాయిదాలలో అప్పు తీసుకొనునది, తిరిగి చెల్లించే విధానము.	సాధారణ షరతుల ననుసరించి.
9.	స్థానిక సంస్థయొక్క ఆర్థిక పరిస్థితి.	ఆర్థిక పద్దులు జతపర్చబడినవి.

మునిసిపల్ ఆఫీసు, విజయవాడ,
2—3—1968. } (సం) కె. మాధవరావు,
సెక్రటరి అండ్ స్పెషల్ ఆఫీసరు.

ట్రాన్సిస్టర్లు

జపాన్ మోడల్ ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ వెలకు రు. 10 ల చొ. వాయిదాల పద్ధతితో పొందండి. Prince Traders, P. Box 1406, Delhi—6.

వ్యాపారము

మా ప్రసిద్ధ ప్రఖ్యాత రోమన్ గడియారము అకు అర్థర్లు మీ చిరామునమయంలో పనిచేస్తూ వెలకు రు. 600 సంపాదించండి. మా ఉచిత షరతులకు, శాంపిల్ గడియారమునకు (వ్రాయండి: Taj Co APT—88) P. Box 1384, Delhi—6

ట్రాన్సిస్టర్

రు. 125/— విలువగల "టోక్యో టెలికింగ్" ట్రాన్సిస్టర్లు విరివిగా విక్రయించి వెలకు రు. 700, అంతకుపైన సంపాదించండి. శాంపిల్ ట్రాన్సిస్టర్లు, ఉచిత పద్ధతులకు వ్రాయండి. వెంటనే పంపెదము.

The Manager (APM 68)
P. Box 1307, Delhi—6

EDUCATIONAL

Account Test: Andhra Pradesh: For Executive Officers; Subordinate Officers Parts: I, II: P.W.D Headmasters & Deputy Inspectors Tests & Zilla parishad Tests. Postal Tution offered. Questions/Answers & Summaries also available for above Tests. Apply to: Account Test Institute, Madras-8.

గుడివాడ మునిసిపాలిటీ

ప్రకటన

1968—69 సం:లో కూరగాయలు మార్కెట్టు, చేపలు, మాంసము, పంది మాంసము మార్కెట్టు మరియు జంతువధ శాలలు మొదలగు వానిలో "రుసుము"మూలు వేసుకొనేటకు, గుడివాడ మునిసిపల్ సెక్రటరీ గారిచేగాని, వారిచే నియమింపబడిన వారిచేగాని గుడివాడ పురపాలక సంఘ కార్యాలయమున తేది: 15—3—68 ఉదయం గం: 9—45 నిలకు బహిరంగముగ వేలము వేయబడును.

పాట షరతులు ఆఫీసు పనిచేయు కాలములో ఉచితముగ పొందవచ్చును.

(సం.) వై. వి. సుబ్బారావు,
గుడివాడ 2-3-68 } శక్రటరి,

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్సు, తిరుపతి.

టెండరు నోటీసు

పశువైద్య కళాశాల, తిరుపతి, తూర్పుదేశాల్లో, తిరుపతి పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్, పశు గ్రామము దానవగైర 1-4-68 నుండి 31-3-69 వరకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లను, 15-3-68 న తేదీ సాయంత్రం 3 గం. వరకు కోరుతున్నారు.

టెండరు వేయదలచినవారు దరఖాస్తు ఫారము, యితర వివరములు సదరు ప్రిన్సిపాల్ ఆఫీసునుండి రు. 5-10 పైడబ్బు రూపమునగాని మనిఆర్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారము డబ్బు ఏ పరిస్థితులలో వాపసు యివ్వబడదు, మరియు సదరు టెండరు ఫారము మరియొకరికి చెల్లనేరదు.

సైదాపేటతాలూకా, చెంగల్పట్టు జిల్లా యందలి విరుగంబాక్కం మరియు సాలిగ్రామం గ్రామములలో ఖాళీ భూముల అమ్మకము

1956 కంపెనీల చట్టము ప్రకారంలో మరియు గోల్డన్ ఫిల్మ్సు ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో నున్న సంస్థ) విషయములోను

మద్రాసు హైకోర్టు
C. P. నం. 30 of 1963 లో.
C. A. నం. 198 of 1967.
C. A. నం. 198 లో 1967 లో

మద్రాసు, హైకోర్టు లిక్విడేటర్ గోల్డన్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, (లిక్విడేషన్‌లో నున్న సంస్థ) లిక్విడేటరు, చెంగల్పట్టు జిల్లా, సైదాపేటతాలూకా, సాలిగ్రామము నందలి 5 27 ఎకరముల విస్తీర్ణముగలిగి పట్టాయు, విరుగంబాక్కం గ్రామములో 2.86 ఎకరముల విస్తీర్ణముకలిగిపట్టాయు ఆవిభజించి సైట్ (తెలుపబడినట్టి) ఖాళీ స్థలములపై గోల్డన్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లోనున్న సంస్థ) వారికిగల హక్కు భుక్తులను కొనుటకై 1968, మార్చి 27 వ తేదీనగాని లేక అంతకుముందుగాని ఈ క్రింది సంతకము దారునకు చేరునట్లు సీలువేసిన ఆఫర్లు కోరబడుచున్నవి. ఈ ఆఫర్లు మద్రాసు, హైకోర్టువారి పరిశీలనకు, ఆమోదమునకు లోబడియుండగలవు. కేవల నివేదకములను ఈ క్రింది సంతకకుదారునుండి పొంద వచ్చును.

కె. వైదీశ్వరన్,
అసిషియల్ లిక్విడేటర్, మద్రాసు హైకోర్టు
అసిషియల్ లిక్విడేటర్ ఆఫ్ గోల్డన్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్,
(లిక్విడేషనులోనున్న సంస్థ)
కొప్రిభవన్, బ్లాక్ నం. 5,
కెంజపట్టిలర్, 35 పాండిబజార్ రోడ్డు,
మద్రాసు—6, ఫోన్: 87845.

ప్రభుత్వ సమాచారం వెల్లడించడంపై ఆంక్ష

రిటైరైన అధికారులకు కూడా వర్తింప జేయాలని కేంద్ర ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, మార్చి 4: అధికార హోదాలో మూలంగా తమకు అప్పగించ బడినవి సమాచారాన్నిగాని, తదితర సమాచారాన్నిగాని, బహిరంగపరచేసినందుకుగాను తగిన రీతిలో తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ రంగ సంస్థల పెందగలవని సివిలియన్ సైనిక అధికారులకు పంపిన నోటు పెందడానికి వీలుగా నిబంధనలను సవరించవలసినదనేదే ప్రభుత్వము పరిశీలిస్తున్నది.

ప్రస్తుతం అలాంటి అనుమతిని ఏ పని చేస్తున్న అధికారులు మాత్రమే పొందవలసి ఉన్నది.

రహస్య పత్రాలలో కొన్ని భాగాలను తాము రచించిన "అజ్ఞాత గాథ" అన్న గ్రంథంలో పొందుపరచిన లెఫ్టినెంట్ జనరల్ బి.ఎం. కౌల్ పైన చర్య తీసుకోరాదన్న ప్రభుత్వ నిర్ణయంపై ఈవేళ లోక్‌సభలో సంక్షిప్తంగా జరిగిన చర్చకు రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రత్యుత్తరమిస్తూ ఈ విషయం తెల్పారు.

శ్రీ కె.ఎన్. గుప్తా (జనసంఘం) ఈ సందర్భంలో చర్చను లేవదీస్తూ, "ఛాన్సర్ల" కోసం అధికారులు ప్రభుత్వ సమాచారాన్ని వినియోగించుకోవడాన్ని నిరుత్సాహపరచేందుకు జనరల్ కౌల్‌పై ప్రభుత్వం ఒక తార్కాణంగా తీసుకొనవలసిందన్నారు. రహస్య పత్రాలలోని సమాచారాన్ని తమ గ్రంథంద్వారా వెల్లడించి జనరల్ కౌల్ రు. 2 లక్షలు, ఆ పుస్తకప్రచురణకర్తలు రు. 10 లక్షలు సంపాదించుకున్నారన్నారు. వెల్లడించబడిన రహస్య సమాచారానికి కాలదోషంపట్టి, శత్రువులు వినికిలాని దైనంత మాత్రంచేత నేరం అంత తీవ్రమైనదే కాదని ప్రభుత్వం భావించి ఉండవలసింది కాదని కూడా ఆయన అన్నారు.

శ్రీ కాబిరాయ్(ఎస్.ఎస్.పి.) ప్రసంగిస్తూ, ఈ సందర్భంలో న్యాయశాఖ ఇచ్చిన సలహాను పాటించి, ఆ జనరల్‌ను ప్రాసిక్యూట్ చేయవలసిందన్నారు.

శ్రీ లోబో ప్రభు (స్వతంత్ర) మాట్లాడుతూ, రక్షణ వ్యవస్థలోని లోపాలను బయటపెట్టిన ఒక అధికారిని కొందరు ప్రతిపక్ష సభ్యులు దుయ్యబట్టడం తమకు ఆశ్చర్యకరంగా ఉన్నదన్నారు.

అది పరిపాలనలో విమర్శలకు లోనైనా ఒక అధికారి "తనను తాను సమర్థించుకునేందుకు" వ్రాసిన గ్రంథం అని రక్షణమంత్రి కొట్టి పారేశారు.

ఆ పుస్తకంపై దుమారం విల్చివేయవలసిందని శ్రీ స్వరణ్‌సింగ్ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ, 1962 సంవత్సరం "అనంత దాయకమైన అధ్యాయం" కాకపోయినప్పటికీ, దేశాన్ని పైనికంగా సంసిద్ధంగా ఉంచేందుకు దరిమిలా ఎంతో కృషి జరిగిందన్నారు. సాయుధ బలాల మనోనిబ్బరాన్ని అభివృద్ధిపరచే కృషికి అంతరాయం కలిగించవద్దని ఆయన కోరారు.

ప్రపంచ ఆంధ్ర సదస్సు సన్నాహాలు

రాజధానిలో జరిగిన సమావేశం తీర్మానాలు

హైదరాబాద్, మార్చి 4: దేశంలోని ఇతర రాష్ట్రాలలోను, విదేశాలలోను నివసించే ఆంధ్రుల సంస్కృతి సాంప్రదాయములు నష్టగిల్లకుండా పరిరక్షించే లక్ష్యంలో అందుకు అవసరమైన పథకాలు రూపొందించటానికి కృషి జరిపే లక్ష్యంతో గత నెల 24వ తేదీనక్కడ దిల్‌షాబాగ్‌లోని అర్జున్ సెంటర్‌లో ఈ లక్ష్యం గురించిన ఉత్సాహంగల ప్రముఖులు పాల్గొన్న ఒక సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి, కళాప్రపూర్ణ శ్రీ జి.ఎన్. సీతాపతి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయినారు.

ఇతర రాష్ట్రాలలోనూ విదేశాలలోను నివసించే ఆంధ్రుల సమాజ సంస్కృతి పరిరక్షణ, మాతృభాషతో వారికి సన్నిహితత్వం ఏ విధంగా కాపాడాలి అనే సమస్యలు గట్టిగా పరిశీలించటం అవశ్యకమనీ, ఇందుకు సాధ్యమైనంత త్వరలో ప్రపంచ ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేయాలనీ సమావేశం తీర్మానించింది. ఈ లక్ష్యంపై అనుసరించిన కృషి జరిగేందుకు, ఈ దిగువ సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేయబడినట్టుగాకూడా తీర్మానం చేశారు.

ఈ కమిటీలో శ్రీయుతులు జి.వి. సీతాపతి, టి. వీరభద్రరావు ఎం.ఎల్.సి., ఎం. వీరభద్రమూర్తి, బి. లక్ష్మీనారాయణ, ఎ. సుబ్రహ్మణ్యం, సి.వి.సౌదీ.రావు, సి. గోపాలకృష్ణయ్య ఎం.ఎల్.సి., ఎమ్. సి. సౌదీ, నరసింహారావు పి. మూర్తయచంద్రరావు, ఎం.ఎల్.సి. కె.వి. నరసింహారావు (బస్తీసులు) టి.పి.కె. అర్మ, జి.సి. సుబ్బారావు (గన్నేస్), టి. సుందరకాన్నుడు, టి. రాజభూషణరావు, టి. విశ్వేశ్వరరావు, ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఇతర సభ్యులుగూడా కమిటీలో చేర్చబడినట్లు కమిటీకి అధికారం ఇవ్వబడింది.

విదేశ దేశాల్లో నివసించే ఆంధ్రులందరి వివరాలతో ఇతర రాష్ట్రాల ఆంధ్రులను గురించి సమగ్రమైన సమాచారం సేకరించి, ఈ ప్రపంచ ఆంధ్ర సదస్సు నిర్వహణకు వారి సహకారం పొందగలుగునట్లుగాను, అటూ విదేశాల్లో ప్రభుత్వం, మాలిషన్, సిలోన్, బర్మా, థాయిలాండ్, మలేషియా, సింగపూర్, ఇండోనేషియా లలోని తెలుగు వారిని సమీకరించుటకు ఒక సమన్వయక ప్రతినిధిబృందం పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ సమావేశం మరో తీర్మానం ఆమోదించింది.

పై లక్ష్యాల సాధనకోసం అన్నివిధాలయిన చర్యలు పైకొనుటకు, కమిటికి అధికారమిస్తూ మరో తీర్మానం ఆమోదించారు.

శ్రీ బి. రాజభూషణరావు, శ్రీ డి. విశ్వేశ్వర [illegible]

కాశ్మీర్ సమస్య భారత్ ఏకాంత

నగరిలో షేక్ అబ్దుల్లా ప్రసంగం

శ్రీనగర్, మార్చి 4: కాశ్మీర్, కాశ్మీరులకు సూత్రమే చెందినదనీ, దాని భవిష్యత్తు నిర్ణయించే హక్కు వారికి మాత్రమే కలదనీ, షేక్ అబ్దుల్లా నేడిక్కడ ఒక పెద్దబహిరంగ సభలో అన్నారు.

దాదాపు మూడు సంవత్సరాల అనంతరము స్వరాష్ట్రానికి వచ్చిన శ్రీ అబ్దుల్లా సభికుల హర్షధ్వానాల మధ్యలో ఆవేశపూరితంగా తమ ఉపన్యాసాన్ని మధ్యలో ఆపివేయవలసి వచ్చింది.

విమానాశ్రయంనుంచి నగరానికిగల ఎనిమిది మైళ్ళు దారి పొడవునా చేరిన జనసమూహాలు షేక్‌కు స్వాగతం చెబుతూ, కాశ్మీరులో లక్షణం బహిష్కారం సేకరించాలని నినాదాలు చేశారు.

బహిరంగసభలో షేక్‌అబ్దుల్లా తమ ప్రసంగం కొనసాగిస్తూ, భారత పాకిస్తాన్‌దేశాలు రాజీపడితే కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదని భావిస్తున్నారని అన్నారు. "ఇది భారత దేశం సమస్యగాని, పాకిస్తాన్ సమస్యగాని కాదు. కేవలము 50 లక్షలమంది కాశ్మీరీల సమస్య మాత్రమే. దానిభవిష్యాన్ని నిర్ణయించే హక్కు వారికి మాత్రమే ఉన్నది".

జెయింట్ల పరిపాలనలో నూతన సంస్కరణలవలన సత్ఫలితాలు

అసెంబ్లీలో మంత్రి అన్సారీ వివరణ: 95 లక్షల మేరకు జెయింట్లశాఖ పద్దుల పతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: జెయింట్ల పరిపాలన అత్యావసరిక పద్ధతిలో, దోషములను సంస్కరించే పంథాలో నిర్వహించబడుతున్నదనీ, ఈ పద్ధతిలో అవలంబిస్తున్న విధానాల వలన మంచి ఫలితాలు కన్పిస్తున్నవనీ నేడు శాసనసభలో జెయింట్ల వకఫ్ మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీఅన్సారీ పేర్కొన్నారు. పెరోల్పు మంజూరు చేయటంలో జాప్యం జరగటం పూర్తిగా నిర్మూలించబడిందని శ్రీ అన్సారీ పేర్కొన్నారు.

జెయింట్ల శాఖకు రు.95,25,000మేరకు బడ్జెట్ పద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి పై విధంగా తెలియజేశారు.

పెరోల్ మంజూరు ఉదారం చేయటంవలన ఖయిదీ తన కుటుంబ అవసరాలకు వ్యక్తిగతంగా శ్రద్ధ వహించటానికి దోహదం అవుతోందనీ, తన నిమిత్త అనంతరం సంఘంలో శీఘ్రంగా పునరావాసం ఏర్పరచుకోటానికి అది వీలు కల్గిస్తున్నదనీమంత్రి పేర్కొన్నారు.

జెయింట్లలో తమ శాఖ, ఇటీవల రెండు పిన్నల పద్ధతిని ప్రవేశ పెట్టిందనీ, ఉత్పత్తిలోను శిక్షణలోను శారీరక పుష్టిగల ఖయిదీల సంఖ్యని వినియోగించుటకు వీలుగా పిన్నల పద్ధతి ప్రవేశపెట్టబడిందనీ కాని పన్నలో, ప్రస్తుతఫిబ్రవరిలో 20శాతం మంది జెయిలు జనాభారు కూడా అవకాశం పుంజుకున్నారని తెలియచేశారు.

ఉత్పత్తి చేసిన వస్తువులద్వారా అందు బాటులో వున్న స్వల్ప మూలధనాలతోనే జెయింట్లశాఖ రు. 16 లక్షల ఆదాయం ఆర్జించగలిగింది. వ్యవసాయోత్పత్తిద్వారా రు. 2.18 లక్షలు ఆదాయం రాబట్టటం జరిగింది. నాగార్జునసాగర్ కాల్వల త్రవ్వడం ద్వారా రు. 1.5 లక్షలు ఆదాయం వచ్చింది. మొత్తం రు. 19.73 లక్షలు ఆదాయం లభించినదని శ్రీ అన్సారీ వివరించారు.

జెయింట్లకు సంబంధించిన పరిశ్రమలను వ్యవసాయ కార్యకలాపాలకు కొంచెం ఎక్కువ మొత్తాలను కేటాయిస్తే జెయింట్ల పాలనా యంత్రాంగానికి ఖయిదీలకు కొత్త పనులలో నైపుణ్యం కల్గించటానికే కాకుండా జెయింట్ల పరిపాలన స్వయంపోషక చేయటానికి కూడా వీలుకల్గుతుందని శ్రీ అన్సారీ అన్నారు. ఆర్థిక పరిస్థితి మెరుగైన మీదట అదనపు సభావిరోధి అదనపు నిధులను పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వం ఉత్సాహంగా ఆలోచిస్తున్నదని అన్నారు.

నెరుబులలో వ్యవహరించటంలో స్వేచ్ఛగా మార్పు, వారిని సరిదిద్దటంలో కొత్తపద్ధతులు జెయింట్ల వ్యవస్థలో మార్పు తీసుకువచ్చి ఫలితంగా నేరం చేసే మనస్తత్వాన్ని తుడుచు లగ్గి పోవడమని శ్రీ అన్సారీ అన్నారు.

ఖైదీ మార్పులు తీసుకురావటానికి, పత్రికల్లో వారికి పెడుతూ నూతన విజ్ఞాన ప్రయోజనం పర్యవేక్షణలో పరిశోధనకు పంపి ప్రాముఖ్యం వుందని ఆయన అన్నారు.

నెరుబుని ప్రవర్తన నేరస్థుల పట్ల, ఏమాంపవలసిన పైఖరి గురించి పరిశోధనజరిపి ఇలోపంగా విజయవంతం కాగల కార్యక్రమం రూపొందించుటకు సుశిక్షితవిధాన సిద్ధపరిచి తగిన సలహాలను, అధ్యయన భవిష్యత్తులోఏర్పాటు చేయగలమని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

నిపుణులయిన యువకులను జెయిలుశాఖ సర్వీసులకు ఆకర్షించి జెయింట్ల పరిపాలన మెరుగు చేసేందుకు, జెయింట్ల శాఖ సర్వీసు పరిస్థితులు మెరుగుచేయటం అవసరం అని ఆయనపేర్కొన్నారు.

[illegible]

గోవాలో 7 గురు ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్

పనాజీ, మార్చి 4: గోవాలో ప్రతిపక్షం యునైటెడ్ గోవన్స్‌పార్టీ సభ్యులు 13 మందిలో 7 మందిని వారి నాయకుడు డా. లాక్రిటో నెట్టో సహా సభనుండి బహిష్కరించటం చెయటం జరిగింది.

వీరిలో ఒక్కొక్కరిని కొంత కొంత కాలం వరకు సస్పెండ్ చేయడంజరిగింది. ఈసస్పెన్షన్ కాలం కొంతమంది విషయం ఒక నెలదాకా కూడా ఉంది.

మార్చి 1న జరిగిన లెజిస్లేటివ్ సమావేశాన్ని ప్రారంభించే ప్రసంగం చేస్తూ ఉండగా ఈ సభ్యులు అల్లరి అభ్యంతరకరంగా, ఆక్షేపణీయంగా, అసభ్యంగా ప్రవర్తించారని పేర్కొనబడింది.

మిగిలిన 5 గురు ప్రతిపక్ష సభ్యులను సభాపతిచే మందలించి వదలివేయబడ్డారు.

నేడు తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ దయా నంద్ బాండోడ్కర్ తీసుకునివచ్చారు.

మార్చి ఒకటో తేదీనాడు నెట్టో సహా ఏడుగురి చేతా సభ్యుడు శ్రీ నాసర్‌సేర్ తమ ప్రసంగం చేస్తూ ఉండగా, ప్రతిపక్ష సభ్యులు అదే పనిగా 35 నిముషాలసేపు అల్లరి హోరెత్తారు.

సస్పెండు కాబడిన సభ్యులు సంబాయిషీ ఇచ్చుకునే అవకాశం ఇవ్వబడింది.

కాని, వారు తాము నాటు సమర్థనానే ప్రవర్తించామని అదే ప్రజాస్వామ్య న్యాయపద్ధతి అని తమ నాటి ప్రవర్తనపట్ల గర్వపడుతున్నామని అన్నారు.

ఈ జాబితాలో దేవి పేరు ఇరువురు సభ్యులు తాముకూడా సహచరులలోనే వెళ్ళన్నామని శాసనసభనుంచి వెళ్ళిపోయారు.

—:o:—

మాస్కో, మార్చి 4: తాష్కెంట్ పట్టణంలో ఈవేళ భూమి కంపించినట్టు, టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఇజ్రేల్ ఆక్రమిత ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటీతీరతాము

అరబ్ అధ్యక్షుడు నాసర్ ప్రతిన

కైరో, మార్చి 4: గత సంవత్సరం జూన్ యుద్ధంలో ఇజ్రేలు ఆక్రమించుకున్న అరబ్ ప్రాంతాలన్నిటినీ తిరిగి తీసుకొనేవరకు సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు శ్రీ నాసర్ నేడు ప్రకటించారు.

పలాయి ప్రజలు ఈ ప్రకటనగన్న హర్షం చేశారు.

హెల్వాన్‌లోని కైరో ప్రాంతంలో ఒక కార్మికుల సభలో ప్రసంగిస్తూ "మనం దేనిని మనకు ప్రమాణంగా యిచ్చినా ఆక్రమిత ప్రాంతాలను తిరిగి తీసుకుంటాము" ప్రతిన పూనుతున్నాం అని శ్రీ నాసర్ ప్రకటించారు. ఈ ప్రాంతాన ఫ్యాక్టరీ పనివారు పాయంకాలం తీవ్రంగా ప్రదర్శనలు జరిపారు.

ఆక్రమిత ప్రాంతాలను ఇజ్రేలు తీసుకుని లొంగిపోవడానికి చలా సమయం కలిగిస్తున్నదని, అల్జీరియాల్లోనూ సృష్టించాలే ప్రయత్నాలకు ఆరబ్ ఎంతమాత్రం బెదరబోదని అయన అన్నారు.

దోర్దాన్ పశ్చిమతీరాన్ని, సినాయి ద్వీపకల్పాన్ని, సిరియాలోని ఆక్రమిత ప్రాంతాలను ఎన్ని కష్టనష్టాలైనా సరే, కొంచెం కొంచెంగానైనా తరిగి తీసుకుని తీరుతామని అయన ప్రకటించారు.

గత గురువారము ఇజ్రేలు జారీచేసిన పత్రాలలో వీటిని శత్రు ప్రాంతాలుగా ఆక్రమిత ప్రాంతాలుగాను పేర్కొనలేదని ఇది కొత్త ప్రేరణ కాగలదని అయన హెచ్చరించారు.

ఈ ప్రసంగాన్ని అక్కడికక్కడే టెలివిజన్ మీద ప్రసారముచేశారు.

ఈజిప్టు లోకూడా ఒక ప్రతిపత్తి అవకాశ పోరికితేలఅధికారాన్ని చేజిక్కించుకోవాలని ఎదురు చూస్తున్నది అని హెచ్చరించారు.

హెల్వాన్‌లోను ఇతరచోట్ల గతవారము జరిగిన ప్రదర్శనలు ప్రభుత్వ శాఖల మధ్య సంబంధ బాంధవ్యాలు సరిగా లేక, అవార్డులు కారణంగా ఉత్పన్నమైనాయని ఆయన విమర్శించారు.

దేశంలో చట్టసమ్మతంగా ఉన్న ఒకే ఒక్క రాజకీయపార్టీ అరబ్ సోషలిస్టు యూనియనును రద్దు చేయాలనడం తెలివి తక్కువ తనం అనీ, అయితే దానిలో సంస్కరణలు అవసరమని తాముకూ సమ్మతిస్తామని ఆయన అన్నారు.

—:o:—

ముద్రాసు విద్యార్థులపై చర్య: కేంద్రం సంతృప్తి

ఇండోర్, మార్చి 4: జాతీయ పతాకాన్ని, రాజ్యాంగాన్ని తగులబెట్టిన విద్యార్థులపై జాతీయ అవమానాల నిరోధచట్టం క్రింద ముద్రాసు ప్రభుత్వం గైకొన్న చర్య కేంద్ర ప్రభుత్వానికి పూర్తిగా తృప్తి కలిగించిందని దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న సాయంత్రం యిక్కడ చెప్పారు.

జాతీయ పతాకాన్ని రాజ్యాంగాన్ని తగులబెట్టిన వారు ఎం. కె. అదుపులో లేరని, నిజానికి వారు తమంతతాముగా అలాంటి పని చేశారని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

—:o:—

పోలీసు విద్యార్థులపై చర్య: కేంద్రం

'కచ్‌పై ట్రిబ్యునల్ తీర్పు చెల్లదు'

పరిమితికి మించి పరిశీలించడమే కారణమని రాజ్యసభలో సభ్యుల వాదన

న్యూఢిల్లీ, మార్చి 5:

కచ్ వివాదంపై అంతర్జాతీయ ట్రిబ్యునల్ తనకు నివేదించిన అంశాలకు మించి పరిశీలించినదని, అందుచేత దాని తీర్పును భారత్ తిరస్కరించాలని నేడు రాజ్యసభలో శ్రీ రాజ్‌నారాయణ్ (ఎస్.ఎస్.పి), శ్రీ ఎన్ ఎస్. భండారి (జనసంఘం)లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సభ్య లిరువురు కచ్ వివాదం తీర్పుపై వేర్వేరుగా తీర్మానాలు ప్రతిపాదించారు. తీర్పును తిరస్కరించాలని ఒకరు, తీర్పుపై చర్చ జరగాలని మరొకరు తమ తమ తీర్మానాలను ప్రతిపాదించారు.

శ్రీ రాజ నారాయణ మాట్లాడుతూ, ట్రిబ్యునల్ తీర్పును అమలు పరచడమంటే దేశాన్ని విభజించడంలో మరొకపద్ధతి అవుతుందని, ట్రిబ్యునలు ఏర్పడక పూర్వం భారత్, పాకిస్తాను లు అంగీకారానికి వచ్చినవని, కాని ఆ వెంటనే పాకిస్తాను దండయాత్ర చేసినందున పాక్‌లో కుదుర్చుకున్న ఒడంబడిక చెల్లదని, సరిహద్దులో శాంతియుత పరిస్థితిని సృష్టించడానికి ఉపకరించే 'ఒప్పందల' క్లాజు పాకు దండయాత్రవల్ల భగ్నమైనదని చెప్పారు.

కచ్ వివాదాన్ని ఒక పార్టీ సమస్యగా చూడరాదని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తిచేస్తూ, పార్లమెంటులో తగిన మెజారిటీ లేనందున సరిహద్దులను పరిపాలనా సంబంధంగా సర్దుబాటు చేయడమే దీన్ని అమలు పరచడమని ప్రభుత్వం అభివర్ణించినదని చెప్పారు.

లోగడ జెరుబారిని పాకిస్తానుకు అప్పగించే సందర్భంలో కూడా స్వర్గీయ నెహ్రూ పార్లమెంటులో ప్రస్తావించారు. అప్పుడుమూడింట రెండువంతుల మెజారిటీ లభించడం కష్టమైనదని కాలేదు.

ట్రిబ్యునల్ తీర్పును అమలు పరచడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం జాతికి, దేశంకోసం ప్రాణాలర్పించిన నాయకులకు ద్రోహం చేయడమని శ్రీ రాజనారాయణ్ అభివర్ణించారు. తన బంధువులను కప్పిపుచ్చుకోడానికి శాంతిగురించి మాట్లాడే జాతి గర్హనీయమని అన్నారు.

ట్రిబ్యునల్ ఎదుట పాకిస్తాన్ చేసినవాదాన్ని ఆయన ప్రస్తావించి వేర విభజనకు ముందు, ఆతర్వాత గల డాక్యుమెంట్లు దానికే అనుకూలంగా వున్నవని, స్వాతంత్ర్యం అనంతరం సమయంలో సరిహద్దులు గుర్తించవలసిన విషయాలపై భారత్, పాకిస్తాను ప్రతినిధుల సంతకాలను ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.

1965 లో యుద్ధ విరమణ జరిగిన తర్వాత చాడ్‌బెట్ కు భారతీయ పోలీసులు వున్నా కమ్రించుకొనడానికిఅనుమతిస్తూ ఒప్పందం కుదరడాన్ని బట్టి, ఆ ప్రాంతంపై భారత్‌కుగల హక్కు రుజువవుతోందని రాజనారాయణ వాదించారు. కాని ఇప్పుడు ట్రిబ్యునల్ ఆ ప్రాంతాన్ని పాకిస్తానుకు ఇచ్చివేసిందన్నారు.

తీర్పుకుమెజారిటీబలం వున్నదానికిమాత్రమే పాకిస్తాను నియమించిన న్యాయమూర్తిఅంగీకరించారని తాను అభిప్రాయపడుతున్నానన్నారు.

శ్రీ భండారి (జనసంఘం) మాట్లాడుతూ, ట్రిబ్యునల్ తనకు నివేదించిన అంశాలకు మించి పరిశీలించినందున ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి పంపే అవకాశం కలదని అన్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించాలంటే మళ్ళీ ఉభయపక్షాలు అంగీకరించవలసి వుంటుందని కాంగ్రెసు సభ్యులు అక్బర్ అలీ ఖాన్, పి. ఎస్. సప్రూలు అన్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించగలవన్న ప్రతిపాదన భారత ప్రభుత్వం పాకిస్తానుకు చేసిందా అని శ్రీ భండారి ప్రశ్నించారు. ఒకవేళ పాకిస్తాను నిరాకరించివుంటే దాని దురుద్దేశాలను బహిర్గతం చేయాలని ఆయన చెప్పారు.

—:o:—

ఐక్య సంఘటన మంత్రులపై దర్యాప్తు

బీహార్ శోషిత్‌దళ్ మంత్రి వివరణ

పాట్నా, మార్చి 5: బిహార్‌లో మాజీ సంయుక్త విధాయక్‌దల్ ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి అయిన శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హాలోసహా కొందరు మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి శోషిత్‌దల్ ప్రభుత్వం దర్యాప్తు జరిపించనున్నది.

మార్చి 13న అసెంబ్లీ సమావేశం ప్రారంభానికి ముందుగానే ప్రభుత్వ గెజెట్‌లో ఆరోపణలను ప్రకటించడం జరుగగలదని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జగదేవ ప్రసాద్ సిన్హా విలేకరులకు నిన్న ఇక్కడ తెలియచేశారు.

శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా కాకుండా యింకా ఏయే మంత్రులపై దర్యాప్తు జరుపుతారో శ్రీ జగదేవ ప్రసాద్ సిన్హా స్పష్టం చేయలేదు.

ఆర్నరు మాజీ కాంగ్రెసు మంత్రులపై ఆరోపణల దర్యాప్తుకు ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆయ్యర్ కమీషన్‌కే ఐక్య సంఘటన మంత్రులపై ఆరోపణల దర్యాప్తు కూడా అప్పగించటం జరుగవచ్చని శ్రీ జగదేవ్ ప్రసాద్ చెప్పారు.

దీనివలన అదనపు వ్యయం తప్పుతుందని ఆయన అన్నారు.

పోలీస్ శాఖపై అసెంబ్లీలో విమర్శ

(1 వ పేజీ తరువాయి)

పెరిగిపోతున్నాయనీ శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు. అవినీతి నిరోధకశాఖ అధికారులు ఎంతసేపటికీ ప్రభుత్వంలో వున్నతాధికారులను విన్నరించి క్రిందితరగతి ఉద్యోగుల్ని శిక్షించడం జరుగుతున్నదన్నారు. పోలీసు శాఖలో అనేక మంది వున్నతాధికారులు లంచగొండులుగా తయారై లక్షలకొలది రూపాయిలఆస్తులు సంపాదించుకొంటున్నట్లు వింటున్నామనీ ఇటీవలనే పత్రికలలోకూడా రాష్ట్ర పోలీసు శాఖ అధికారులు కొందరిని గూర్చి వార్తలు ప్రచురించడం కూడా అయినదనీ అన్నారు. అక్రమంగా డబ్బు చేసుకుంటున్న అధికారులను గురించి అవినీతి నిరోధక శాఖ లోగడనే ఎందుకు తెలుసుకొనలేక పోయిందని శ్రీ అచ్యుతరెడ్డి అడిగారు. ప్రభుత్వం వారిపై ఎందుకు చర్య తీసుకొనలేదని ప్రశ్నించారు. ఇటువంటి పరిస్థితులు పోలీసు శాఖలో ఏర్పడి వున్నప్పుడు ముఖ్యమంత్రి పోలీసు శాఖను పాగడటం సమర్థనీయంగా లేదని విమర్శించారు.

శ్రీ అచ్యుతరెడ్డి రాజధాని నగరంలో శాంతి

(మిగతా 5 వ కాలంలో)

అవినీతికి పాల్పడిన డాక్టర్లపై కఠిన చర్యలు

బర్తరఫ్ చేయడానికి కూడా సిద్ధమేనని మంత్రి శ్రీ పి వి నరసింహారావు ఉదాటన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి, హైదరాబాద్ మార్చి 5

గ్రామీణ ప్రాంతాలలో పనిచేయడానికి వైద్యాధికారులు అవినీతి పద్ధతులకు పాల్పడడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, అలాంటి సందర్భాలు తమ దృష్టికి వచ్చినప్పుడు నేరస్థులుగా ఋజువైన వారిపై తీవ్ర చర్యలు తీసుకోబడతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య సర్వీసులో మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు హెచ్చరిక చేశారు.

ఆరోగ్య వైద్యఉద్యోగులసంఘం మెదక్ జిల్లా మహాసభను ప్రారంభిస్తూ, వైద్య ఆరోగ్య సర్వీసులశాఖను క్రమబద్ధంచేసి, తీవ్రమైన మార్పులు ప్రవేశపెట్టడంద్వారా అందరికీ కర్తవ్యాలను కేటాయించడానికి కృషి జరుగుతున్నదని శ్రీ నరసింహారావు చెప్పారు. కొందరు ఉద్యోగులకు తక్కువనవని, మరికొందరికి మితిమించినవని వున్నట్లు తాము తమ అనుభవంలో చూశామని ఆయన అన్నారు.

ప్రభుత్వఆసుపత్రులడాక్టర్లపైవున్నఫిర్యాదులను ప్రస్తావిస్తూ, ప్రజలకు వైద్యసహాయం అందజేయడానికి ప్రభుత్వంకోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నదని, డాక్టర్లకు కూడా వేతనాలు చెల్లించడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు ఆసుపత్రిలో చేర్చుకొనడానికి గాని, మరిదేనికి గాని వైద్యులు లోగులు వద్ద డబ్బు వసూలు చేయరాదని తెలుపుతూ ఈ విషయమై భవిష్యత్తులో ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం సహించజాలదని ఆయన హెచ్చరించారు.

"ప్రజలకు చిత్తశుద్ధితో, నిజాయితీగా సేవ చేయని వ్యక్తులను నేను బర్తరఫ్ చేస్తాను" అని ఆయన ఉద్ఘాటించారు.

అయితే, ఉద్యోగులు కూడా సేవా బాధ్యతను గుర్తించి మెలగాలనీ, అంతేగాని "హీరోలా" లు, సమ్మెలు వంటి బెదిరింపులకు పాల్పడరాదని ఆయన హెచ్చరికచేశారు. నల్లబెండల ప్రదర్శనలవంటివి, దృఢనిర్ణయాలు గైకొనడం విషయంలో తమను వెనక్కుతగ్గేలా చేయజాలవని, అయితే సమంజసమైన, న్యాయమైన కోరికలను తీర్చడానికి తాము ఎల్లప్పుడు సంసిద్ధులమని ఆయన ఉద్ఘాటించారు.

సత్వర నిర్ణయాలు చేయకపోతే, ఎవరినీ సంతృప్తిపరచడం సాధ్యంకాదని ఆయనన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు, తమ వైఖరిని స్పష్టంచేయడం ప్రభుత్వానికే ప్రయోజనకరమని ఆయన తెలిపారు.

నేటి ఉదయం సంగారెడ్డిలో జరిగిన ఈ ప్రారంభోత్సవానికి పెక్కుమంది ఉద్యోగులు, స్థానిక అధికారులు హాజరైనారు. మెదక్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. జగ్గపతిరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. వెంకటస్వామి (ఎం. పి.) నరసింహారెడ్డి (ఎం. ఎల్. ఎ) ఉద్యోగుల కేంద్రసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం ఖాన్, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ కూడా సభలో ప్రసంగించారు.

ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ బి. బాలరంగం సభికులకు స్వాగతమిస్తూ, గత పదకొండు నెలల కాలంలో మంత్రి శ్రీ నరసింహారావు ఆరోగ్యశాఖ మంత్రిగా చేసిన సేవలను ప్రశంసించారు. తమ సంఘం ఐ. ఎన్. టి. యు. సి. కి అనుబంధంగా వున్నదని ఘెరావోలు, సమ్మెలవల్ల తమ సంఘానికి విశ్వాసం లేదని ఆయన తెలిపారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జగపతిరావు అధ్యక్షోపన్యాసంచేస్తూ, ఉద్యోగులకు సహాయం చేస్తామని వాగ్దానం చేశారు. కష్టించి పనిచేయవలసిందని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి శ్రీ శ్యాంనాథ్ వందన సమర్పణ చేశారు.

గోవాలో ఎరువుల ఫ్యాక్టరీ

న్యూయార్క్, మార్చి 5: బ్రిటిష్—అమెరికన్ సంస్థలు కలసి 4.5 కోట్ల డాలర్ల ఖర్చుతో భారత్‌లో ఎరువుల కర్మాగారాన్ని స్థాపించనున్నట్లు తెలియవచ్చింది.

ఈ కర్మాగారం గోవాలో స్థాపించబడుతుంది. ఇది రోజుకు 600 మెట్రిక్ టన్నుల అమోనియాను, 1030 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులను ఉత్పత్తి చేసే శక్తి కలిగివుంటుంది.

వ్యక్తుల రాబడి పన్ను రాయితీ

(1 వ పేజీ తరువాయి)

మొత్తం 18శాతం పన్నును విధించాలని నివేదిక సిఫారసు చేసింది.

కంపెనీలఅన్నిరకాల (స్థిరమైనవి, అప్పుగా తెచ్చుకున్నవి కూడా) పెట్టుబడులపై ఒక శాతంపన్ను విధించాలని, అదే సమయంలో కంపెనీల లాభాలపై సాధారణ స్థాయిలో పదిశాతం తగ్గింపుకూడా శ్రీ భూతలింగం ప్రతిపాదించారు. అప్పుడు కంపెనీలలాభాలపై పన్ను ప్రామాణిక రేటు 45 శాతం ఉండాలి.

పెట్టుబడి పన్ను విదేశకంపెనీలకు, భారతీయ కంపెనీలకు అవిభాజ్యాలు చేసుకున్నా చేసుకోకపోయినా వర్తిస్తుంది

సహకారసంఘాల విషయంలో లాభాలపై పన్ను ప్రతిపాదించ బడింది.

సంవత్సరపన్ను కొనసాగింపును సిఫార్సుచేస్తూ, మరొక సుంకం స్థానంలో ఒకవ్యక్తి వదలి వెళ్లిన ఆస్తి సాతిప్రదికగా గాక మరొక వ్యక్తి స్వీకరించినఆస్తి ప్రాతిపదికగా వారసత్వపు పన్నును విధించడం మరింతన్యాయము, సహేతుకం కాగలదని శ్రీ భూతలింగం సూచించారు.

బహుమతి పన్ను విషయంలో, ఆ పన్ను చెల్లింపు బాధ్యత దాతపై గాక, పుచ్చుకొన్న వ్యక్తిపై వేయడం తార్కికంగా మరింత న్యాయమూ, సౌకర్యవంతమూకాగలదని ఆయన పేర్కొన్నారు. ఒకవేదికలో ఒకవ్యక్తి తీసుకొన్న అన్నీ బహుమానాలను కలిపి కూడి, ఆ మొత్తంపై దానికి తగు విధంగా పన్ను వేయాలని ఆయన చెప్పారు.

హరిజనబాలుని సజీవదహనం: కంచికచర్లలో ఘోర కృత్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5: కృష్ణా జిల్లాలోని కంచికచర్ల గ్రామంలో ఒక 19 సంవత్సరాల హరిజన బాలుని సజీవ దహనం చేశారనీ, నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో తెలియ జేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మరిముగ్గురు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ సరి అయిన పద్ధతిలో శ్రద్ధతో కేసును దర్యాప్తు చేయవలసిందిగా పోలీసువారిని ప్రభుత్వం ఆదేశించిందని ముఖ్యమంత్రి అన్నారు.

గత నెల 24వ తేదీన కొన్ని వంట పాత్రలు దొంగిలించాడనే నేరంపైన కంచికచర్ల గ్రామంలోని కొందరు వ్యక్తులు ఒక హరిజన బాలుని ఒక సుంజకు కట్టి తీవ్రంగా కొట్టి కిరోసిన్ పోసి నిప్పు అంటించి సంచుల ఆ బాలుడు దహనమై పోయినాడని ముఖ్యమంత్రి అన్నారు.

పై సంఘటన అతిహేయమైన సంఘటన అని తమ ప్రసంగంలో ముఖ్యమంత్రి నిరసించినట్లు యు. ఎన్. ఐ. వార్తా సంస్థ పేర్కొంటున్నది.

పై చర్యను కంచెకచర్లకు చెందిన ఆదెమ్మ తదితరులు చేశారనీ ఆ హరిజన యువకుడు ఎలాగో తప్పించుకుని గాయాలతో పోలీసులకు ఫిర్యాదు చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ యువకుణ్ణి సందిగాము ఆసుపత్రిలో చేర్చారనీ, ఆ తరువాత విజయవాడ ఆసుపత్రికి చేర్చగా అతడు అచ్చట మరణించాడనీ ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు యు. ఎన్. ఐ. వార్తా సంస్థ తెలుపు తున్నది.

కచ్‌లో సరిహద్దు గుర్తింపు

ఈ నెలాఖరులో ప్రారంభం

పెక్కు అంశాలపై భారత్ పాకిస్తాన్ అధికారుల మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 5:

కచ్ ట్రిబ్యునల్ తీర్పుకు అనుగుణంగా కచ్ ప్రాంతంలో ఉభయ దేశాల మధ్య సరిహద్దు గుర్తింపునకు సంబంధించిన పెక్కు అంశాలపై భారత్, పాకిస్తాన్ అధికారులు నేడు అంగీకారానికి వచ్చారు.

ఉభయ దేశాల ప్రతినిధులు నేడు మళ్ళీ జరిపిన చర్చలలో ఈ సరిహద్దు గుర్తింపునకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమం ఈ నెలాఖరులో ప్రారంభించి, మొత్తం కార్యక్రమాన్ని వచ్చే ఏడాది మధ్య భాగానికి పూర్తి చేయాలని అంగీకరించారని అధికార ప్రతినిధి చెప్పారు.

అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు ఏర్పాటు అయిన ఉభయ దేశాల ప్రభుత్వాల ఏజంట్ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం నిన్న ఇక్కడ సమావేశం ప్రారంభించిన ఈ అధికారులు రేపు తమ చర్చలను ముగించగలరని భావించబడుతున్నది.

భారత, పాకిస్తాన్ బృందాలు నేడు జరిపిన సమావేశంలో ట్రిబ్యునల్ నిర్ణయించిన ప్రకారం సరిహద్దు గుర్తింపుకు అనుసరించవలసిన విధానాన్ని నిర్దేశిస్తూ గత సంవత్సరం జెనీవాలో ఉభయదేశాలు సంతకాలు చేసిన ఒప్పందంపై ఒకరిఅభిప్రాయాలు మరొకరు తెలుసుకున్నారు. తర్వాత ఈ ఉభయదేశాల ప్రతినిధి వర్గాలు వేటికవి వేరే సమావేశం జరిపి, మళ్ళీ సంయుక్త సమావేశంలో చర్చలు కొనసాగించారు.

—:o:—

పోలీసు కాల్పుల్లో ఒకరికి గాయాలు

మహారాష్ట్ర పట్టణములో సంఘటన

నాగపూర్, మార్చి 4: బల్దానాజిల్లాలోని మల్కాపూర్ పట్టణంలో గతరాత్రి కొట్టాటకు దిగిన రెండు వర్గాలవారిని చెదరగొట్టడానికి పోలీసులు తుపాకి కాల్పులు జరుపగా ఒక వ్యక్తి గాయపడినట్లు నేడు ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతోంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7, మ॥ 1_50, సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1_30, సా॥ 6, రా॥ 8.]

గురువారం, మార్చి 7

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 విజయవాడ వలె 7.30 సంగీత శిక్షణ 7.45 సూక్తిముక్తావళి 7.50బజారు ధరలు .

మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 గాత్రం 1.40 చిత్రసీమ.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 బాలవిహార్ 7.15 తెలుగుబాట7.30 చిత్రసీమ 7.45 రాగం, తానం, పల్లవి 8.40'ఎర్రగన్నేరు' 9.30 డిబేట్ 10.00 గాత్రం 10.40 జనగణమన.

హైదరాబాద్—బి

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (522.6 మీటర్లు)

సా. 5.55 నుండి రా. 10.40 వరకు

283 మీ.

మ. 2.00 విలాయత్‌ఖాన్ సితార్2.20 డి.వి. పలూస్కర్ 2.30 ప్రాథమిక పాటశాలకు 2.50 సుగంసంగీత్.

రా. 8.15 చిత్రపద్‌సే 8.45 వయోలిన్ 9.00 ఘజల్, గీత్ 9.30 ఉర్దూలో కార్యక్రమము 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 బజారు ధరలు 7.15 కంభంపాటి ఏడుకొండలు 7.30 సంగీత శిక్షణ 7.45 లయ విన్యాసం.

మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 నాదస్వరం.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.15 పదబంధము 6.30 చిత్రతరంగిణి 7.15 వంటసీమలు 7.45 రాగం, తానం, పల్లవి 8.30 గానసుధ 9.30 డిబేట్ 10.00 ఉస్తాద్ అబ్దుల్ కరీంఖాన్ 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.45 మరైవళి 6.55 అహింస్లైయిన్ కురల్ 7.00 వాద్య సంగీతం 7.30 నేదునూరి కృష్ణమూర్తి: గాత్రం 9.00 గీతమంజరి 9.15 గాత్రం 9.45 కె. చొక్కలింగం 10.00 గాత్రం 10.30 మధుర గీతం.

మ. 11.55 ప్రాంతీయవార్తలు12.00 కార్మికుల కార్యక్రమము 1.00 గాత్రం 1.30 వాద్యగోష్ఠి.

సా.5.30 మెర్లిన్ 5.45 వాద్యసంగీతం 6.15 వాణిజ్యవార్తలు 6.30 రూపకం 6.45 చిత్రగానం 8.00 గాత్రం 9.30 గాత్రం 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

మద్రాసు అసెంబ్లీలో తెలుగులో ప్రసంగం

సభారికార్డులో చేరదని సభాపతి తీర్పు

మద్రాసు, మార్చి 5: శాసన సభ నిబంధనల ప్రకారం సభా కార్యక్రమం తమిళంలోగాని, ఇంగ్లీషులోగాని నిర్వహించ బడాలని మద్రాసు శాసన సభలో సభాపతి శ్రీ ఎస్.బి. ఆదిత్యన్ నేడు తీర్పు ఇచ్చారు. సభ్యులు హిందీ, తెలుగు, సంయుక్తాంధ్ర, కన్నడం భాషలలోనేగాక, ఎవరి మాతృ భాష అయినా బర్మీస్, ఫ్రెంచి, జర్మనీ మున్నగు విదేశ భాషలలో ఏదయినా ఆ భాషలో కూడా మాట్లాడడానికి నిబంధనలు అంగీకరిస్తాయని కూడా ఆయన తెలిపారు. అయితే అలాంటి ప్రసంగాలు సభా కార్యక్రమంలో భాగంకావన్నారు.

నేడుకూడ నిన్నటి సంఘటన పునరావృత్తమైంది. స్వతంత్ర సభ్యుడు శ్రీ బి. వెంకటస్వామి తన ఉపన్యాసాన్ని తెలుగులో ప్రారంభించగా, అందుకు కొందరు సభ్యులు అభ్యంతరం చెప్పారు. దానిపై సభాపతి మాట్లాడుతూ తెలుగుకు ప్రత్యేక హోదా ఇవ్వాలంటే, నిబంధనలను సవరించ వలసి వున్నదన్నారు. దీనిని ఒక అధికార తీర్మానంపై మాత్రమే చేయడం సంభవమన్నారు.

శ్రీ వెంకటస్వామి తమనిన్నటి అసంపూర్తి ప్రసంగాన్ని కొనసాగించ వలసినదిగా సభాపతి కోరారు.

శ్రీ వెంకటస్వామి తమ ప్రసంగాన్నిపూర్తి చేశాక, ఒక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ టి. మార్టిన్ పాయింట్‌లన్ ఆర్డర్‌పై మాట్లాడుతూ ఆంధ్రలోగాని, మైసూరులోగాని తమ ప్రాంతాన్ని విలీనంచేయాలనిహైసూర్ ప్రాంతంలోగల కోర్కెను బలీయం చేయడం కోసం కావాలని శ్రీ వెంకటస్వామి తెలుగులో మాట్లాడారని అన్నారు.

సభాపతి మాట్లాడుతూసభాకార్యక్రమంలో చేరని ఉపన్యాస భాగంపై పాయింట్‌లన్ ఆర్డర్ ఏవిటని అడిగారు.

డాక్టర్ హబీబుల్లాబేగ్ (ముసిలిం లీగ్) లేచి, తాము ఉర్దూలో మాట్లాడ వచ్చునా అని అడిగారు. సభాపతి జవాబిస్తూ ఉర్దూలో మాట్లాడ వచ్చునని సభారికార్డులో అది చేరదన్నారు.

ఇతర భాషలలో మాట్లాడ వచ్చునంటూ రికార్డులో చేరదనడం ఎ న్లాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జేమ్స్ అడిగారు.

తాము నిబంధనలను పాటించ వలసి ఉన్నదని సభాపతి చెప్పారు.

శ్రీ కె. వినాయకం(కాం) ప్రసంగిస్తూ ఆంధ్రశాసన సభలో తమిళ ప్రసంగాలను అనుమతించాలని ఆ రాష్ట్ర అధికారులను మద్రాసు ప్రభుత్వం కోరిందా అని ప్రశ్నించారు.

ఈ విషయాన్ని ఆ రాష్ట్ర శాసన సభలో అడగ వలసివుందని సభాపతిఅన్నారు.

ఓవోమాల్ట్ తయారీదారులతో మరియొక్క ఉత్తమ ఆహార పానీయము



మిల్‌కోటిన్‌ను సేవించ ప్రారంభించి ప్రొటీనేజరులతో కలవండి!

మిల్‌కోటిన్ కుటుంబమునకు అత్యావశ్యకమైన ఆహార పానీయము, ప్రతియొక్కరికి అవశ్యకమైన ఆహారాంశములతో నిండినది. ఆరోగ్యకరమైన మిల్‌కోటిన్‌తో బార్లీ మాల్ట్, ఎక్సెట్రాక్ట్, ఫుల్ మిల్క్ క్రీమ్ పౌడరు, పిస్టాచియొ, స్యాఫ్‌రాన్- కార్డమమ్, మరియు నయాసినమైడ్, ఐరన్, క్యాల్షియమ్, భాస్వరము మొదలగు విటమినులు ఖనిజ లవణ రూపములలో మండును. మరియు ప్రొటీనలు! మిల్‌కోటిన్ మీ కుటుంబములో నందరు ఇష్టపడుదురు. దానియొక్క రుచి మరి సువాసన మీకు క్రొత్త అనుభవమును ఇచ్చును.

మిల్‌కోటిన్

శక్తిదాయక ఆహార పానీయము

తయారీదారులు

ఫుడ్ ప్రొడక్ట్స్ & ఫర్టిలైసర్స్ లిమిటెడ్.,

తాడేపల్లిగూడెం, A. P.

వ్యాపార నిర్వహణము : 115-B ఎస్. ఎస్. పి. పోస్టరోడ్. మదరాసు-1



మతిమరుపు అతి ప్రమాదకరం

మీ జీవిత బీమా పత్రాలను ఇటీవల సరిచూసుకున్నారా ? మీరీ కింది విషయాలు గమనించారా ?

- వయస్సు గురించిన వివరాలు
- చిరునామాలో మార్పు ఏదైనా వుంటే అది తెలియబరిచారా
- మీ పట్టా ప్రతిఫలం ఎవరికి ముట్టాలో పేర్కొన్నారా

ఈ పైన వివరించిన అంశాలను పట్టాదారులు సకాలంలో తెలియబరచనందున ఏటేటా అనేక క్లెయిములను వెంటనే పరిష్కరించడానికి వీలు లేకుండా పోతున్నది.

నేడే మీ పాలసీని తనిఖీ చేసుకోండి. ఈ నెల ప్రతి నెలా కట్టవలసిన ప్రీమియం సంగతికూడా సర్వదా జ్ఞాపకం వుంచుకొని, సకాలంలో సరియైన ఆఫీసుకు పంపించండి.

జీవితబీమాకు ప్రతిగా మరొకటిలేదు

EP-LIC.52 68.

గంటల పంచాంగం

శ్రీ స్వవంగనామ సం. ఫాల్గుణ శు., సప్తమి: 1968 సం. మార్చి 6 బుధవారం. బుధ: సప్తమి: రా. 1.42 కృత్తిక: వ. 11.42. వర్జ్యం: తె. 5.37 మొదలు.

1968 సం. మార్చి 7 గురువారం. గురు: అష్ట మి: రా. 3.53, రోహిణి: వ. 2.34, వర్జ్యం: 7.24 వనకు. రా. 8.43 మొదలు 10.29 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొవులకు నవి పేయకునికి
పరాయణము: పరమ ధర్మపథము (కేన్స్. మహాభారతము.)

శ్రీ స్వవంగనామ సం. ఫాల్గుణ శు. సప్తమి: బు ధ వా ర ం

విద్యుచ్ఛక్తి అవసరాలు

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి అవసరాలకుతగినట్లుగా లేనందు వల్ల వ్యవసాయానికి వ్యవసాయము దెబ్బతింటున్నది, పరిశ్రమలూ పెరగడం లేదు. మనచుట్టుప్రక్కల ఉన్న కొన్నికొన్ని రాష్ట్రాలతో పోల్చి చూచుకొంటేమనరాష్ట్రంలోవిద్యుచ్ఛక్తి ఉత్పత్తితక్కువే; వాడకిమూతక్కువే. సంపన్న దేశాలలోనే గాక, వర్ధమాన దేశాలలోకూడా అభివృద్ధియాక్క ప్రమాణాన్ని నిర్ణయించడం విద్యుచ్ఛక్తి వాడకంద్వారానే తేల్చవచ్చు. ఇట్లా చూచుకొంటే, మన రాష్ట్రం ఎంతో వెనుకబడ్డదని వ్యక్తం అవుతుంది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తివాడకం విషయంలో మనకిన్నా వెనుకబడిన రాష్ట్రాలు దేశంలో కొన్ని ఉండవచ్చు. కాని అవి ఇప్పుడు సంగతి మైన విషయం కాజాలదు. విద్యుత్ ఉత్పత్తికి పుష్కలంగా వనరులు, అవకాశాలు ఉన్న రాష్ట్రంలో పరిశ్రమలకు, నిర్వహణకు పుష్కలమైన సంపత్తి ఉన్న రాష్ట్రంలో, అన్నింటికన్నా ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి పథకాలను గురించే శ్రద్ధ వహించి పని చెయ్యవలసి ఉంటుంది.

ఇప్పుడుధనాభావంవల్ల నేమి, నాల్గవ ప్రణాళిక రచన కోసం ఏమి, చేతుల్లోఉన్న కార్యక్రమాలనుతప్ప, వేరే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేబట్టడం లేదు. అయినా నాల్గవ ప్రణాళికలో చేర్చించి, దానిని నిర్మించేందుకు వీలుగా విద్యుత్పథకాలను రూపొందించుకోవలసిన అవసరంఉంది. నిజానికి మన రాష్ట్రంలో ఇ వ్యవసాయ కార్యక్రమాలకన్నా, విద్యుత్పథకాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. నీటి పారుదల ప్రాజెక్టులను పెద్దవానిని తలపెట్టి, ఇప్పటికి మూడు ప్రణాళికలుగా రాష్ట్రం అవస్థ పడిపోతున్నది. ఆ ప్రాజెక్టుల పనిలో వ్యవధానం వలన ఇంజనీర్లలో నిరుద్యోగం కూడా ఏర్పడిపోయింది. కాబట్టి ఇప్పుడు రాష్ట్రంలో ఎటువంటి పథకాలు వేసుకున్నా, సాంకేతికులలో నిరుద్యోగాన్ని తగ్గించేది, రాష్ట్రంలో ప్రయోజనకరమైన అభివృద్ధిని సాధించేది అయిన కార్యక్రమాన్నే వేసుకోవలసి ఉంటుంది. ఇంతవరకు మన ప్రాజెక్టులకుసంప్రాప్తంఅవుతూ వస్తున్న చరిత్రను గూడా ఈ సందర్భంలో మరచిపోకూడదు. అందువలనే ఇప్పుడు కృష్ణా, గోదావరి నదీ ప్రాంతాలలో కొత్త జలవిద్యుత్ పథకాలను గురించి సర్వే అంగానే ఈ చరిత్రఅంతా మరిచిపోయామా అని అనిపిస్తుంది.

ఈ నదులకు, ఈ నదులలోని జలాలకు సంబంధించిన వివాదం తేలకుండా పథకాలు వేసుకొంటే లాభంఏమిటి? ఏ పథకం వేసినా అదిసత్వరం అమలుజరిగి, ఫలితాలు అయ్యేట్లు ఉండాలి. ముఖ్యంగా మన రాష్ట్రంలో విద్యుత్ పథకాల విషయంలో తాత్సారపుపద్ధతులు పనికిరావు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సంపత్తి వృద్ధి చెందనిదే, రాష్ట్రం అభివృద్ధి చెందడం కష్టం కాగల స్థితిలో ఇప్పుడు మనం ఉన్నాము. గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చెయ్యాలంటే విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని విధిగా ఇప్పటికంటే ఎన్ని రెట్లుగానో అభివృద్ధి చెందించుకోవలసి ఉంది. లేకపోతే, ఇటువంటి గ్రామాలకు, అటు పరిశ్రమలకు పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తిని తగిన విధంగా సమకూర్చడం అన్నది కిలిసిరాకుండా పోతుంది. పైగా కొత్త సమస్యలు సృష్టిస్తుంది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యబడిన గ్రామాల అభ్యున్నతి విశేషాన్ని సందర్శించిన తిదితర గ్రామాలవారు తమకుకూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని కోరుతున్నారు. శాసన సభలో విద్యుచ్ఛక్తి పద్దుపై జరిగిన చర్చను గమనించినట్లయితే, గ్రామాలలో విద్యుచ్ఛక్తి విస్తరణ కార్యక్రమాని అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు ఎంత ప్రాధాన్యాన్ని ఇస్తూఉన్నదీ వ్యక్తమవుతుంది. ముఖ్యంగా రాష్ట్రంలో వెనుకబడివున్న ప్రాంతాలలోని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలను అధికం చెయ్యాలని కోరడం ఇప్పట ప్రధానంగా గమనించవలసిన విషయం. ఇప్పుడు ఇందులో ఇమిడిఉన్న అర్థాన్ని వివరించవలసిన అవసరం లేదు. కాని అందులో ఇమిడిఉన్న అర్థాన్ని మాత్రం అంతా అవగతం చేసుకోనవలసి ఉంటుంది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో తొందరగా పనులు జరగడం అవసరం. ఇప్పట జలవిద్యుత్ పథకాలు, వాని సరే అని పని కల్పించుకొనడం మంచి విషయమే అయినా; థర్మల్ కేంద్రాల విషయం అశ్రద్ధ చెయ్యకూడదు. అసలు మన రాష్ట్రంలో తక్కువ స్థాయి జలవిద్యుత్ పథకాల కన్నా, థర్మల్ కేంద్రాలను అధికంగా స్థాపించడానికి కృషి జరగవలసిఉంది. ప్రభుత్వానికి ఈ విషయం తెలియదని ఎవరూ అనరు. ప్రభుత్వంకూడా అటువంటి ప్రయత్నంలోనే ఉంది. కొత్తగూడెం, విజయవాడ, రామగుండం థర్మల్ కేంద్రాల విస్తరణ విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేసికూడా ఉన్నారు. అయితే తక్కువ స్థాయి జల విద్యుత్ కేంద్రాల కన్నా, థర్మల్ కేంద్రాలు, ఏ స్థాయిలోనివి అయినా ప్రశస్తమైనవని చెప్పక తప్పదు. థర్మల్ కేంద్రాలకు అనావృష్టి బాధ ఉండదు. పైగా ఎక్కడ నైనా దానిని నిర్మించవచ్చు. అందువల్ల మన రాష్ట్రంలో విద్యుదభివృద్ధికి ఇటు జలవిద్యుదాధారాలను, అటు థర్మల్ ఆధారాలను ఉపయోగించుకొంటూ మొత్తంమీద త్వరితగతిని రాష్ట్రం విద్యుచ్ఛక్తి సంపన్నం అయ్యేట్లు చూచుకోవలసిన అవసరం ఉంది.

ఇండియా గేటువద్ద జార్జి రాజు విగ్రహం

రాజ్యసభలో రభస

న్యూఢిల్లీ, మార్చి 5: ఇక్కడ ఇండియా గేటువద్దనున్న అయిదవజార్జిరాజు విగ్రహాన్ని తొలగించడంలో జరుగుతున్న ప్రభుత్వ జాప్యం నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల కాలంలో స్వల్పగలభాకు కారణమైంది.

విగ్రహాల స్థాపన సంఘం, ఈ విగ్రహం తొలగించాలని సిఫార్సు చేయలేదని, హౌసింగ్ శాఖ సహాయమంత్రి శ్రీ ఇక్బల్‌సింగ్ అనగా, ఈ సంఘంలో సభ్యుడైన శ్రీ గంగాశరణ సిన్హా ఆ ప్రకటనను సవాలు చేశారు.

అయిదవ జార్జిరాజు విగ్రహాన్ని తొలగించి ఆ స్థానంలో మహాత్మాగాంధి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సంఘం సిఫార్సు చేసిందని ఆయన అన్నారు.

మంత్రి తప్పు చెప్పారా శ్రీ సిన్హా తప్పు చెప్పారో స్పష్టపడేవరకూ సభలో మరొక విషయం ప్రస్తావితం కారాదని శ్రీ వి. ఎం. చార్లీయా అన్నారు.

పరిస్థితిని స్పష్టం చేయడానికి ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ జోక్యం చేసుకోబోగా, ప్రస్తుత విషయానికి సంబంధించిన మంత్రి మాత్రమే విషయం వివరించాలంటూ శ్రీ రాజనారాయణ అభ్యంతరం పెట్టారు.

విగ్రహాల సంఘం కొన్ని నిర్ణయాలు చేసిందని తాము వాటిని సభకు తెలియజేస్తామని శ్రీ ఇక్బల్‌సింగ్ చెప్పారు.

శ్రీ దేశాయి తిరిగి లేచి నిలబడి, మంత్రివర్గంలో సీనియర్ సభ్యుడుగా తనకు తమ సహచరునికి సహాయపడే హక్కు వున్నదన్నారు.

అన్ని విగ్రహాలను తొలగించవలసిందని సంఘం సిఫార్సు చేయలేదని శ్రీ ఇక్బల్‌సింగ్ చెప్పారనీ, ప్రస్తుత విగ్రహం విషయంలో జార్జిరాజు విగ్రహంస్థానే గాంధిజీ విగ్రహం ప్రతిష్ఠించాలని సంఘం సిఫార్సు చేసిందని ఆయన వివరించారు.

శ్రీ దేశాయ్ మాటల గారడీ చేస్తున్నారని శ్రీ రాజనారాయణ అనగా, సభాధ్యక్షులు శ్రీ వి. వి. గిరి జోక్యం చేసుకుంటూ, ప్రధాని సభలో లేనప్పుడు పరిస్థితిని ఉపప్రధాని తప్పక స్పష్టపరచవచ్చునని పేర్కొన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ మోహన్ ధారియా కూడా శ్రీ దేశాయ్ సమాధానంపట్ల అసంతృప్తి ప్రకటిస్తూ, స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలైనా జార్జిరాజు విగ్రహాన్ని ఎందుకు ఉండనివ్వారని ప్రశ్నించారు.

"అనవసరమైన తొందర" ఉండరాదని శ్రీ దేశాయ్ చెప్పారు.

హౌసింగ్ మంత్రి శ్రీ జగన్నాథరావు, శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నకు సమాధానమిస్తూ, లోక్ సభ సభాపతితో సంప్రదించి, లాలా అజపత్ రాయ్ విగ్రహం ప్రతిష్ఠించడానికి ఒక స్థలాన్ని ప్రధాని త్వరలోనే ఎన్నిక చేస్తారని చెప్పారు. (యు. ఎన్. ఐ)

—:o:—

ఇకనుంచి హిందీలో ప్రసంగాలు

శ్రీ నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, మార్చి 5: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ఇక నుంచి హిందీలో మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నారు.

ఇండోర్‌లో అక్కడ శ్రోతలు ఇంగ్లీషులో మాట్లాడితే ఇష్టపడతారో లేదో అని తాము కన్నడంలో మాట్లాడినామనీ, హిందీలో తమ ప్రసంగాన్ని ఒక వాంటరు అనువదించారనీ శ్రీ నిజలింగప్ప చెప్పారు.

వ్యాకరణ బద్ధంగా క్రమమయిన హిందీలో తాము మాట్లాడగలం గాని, ఆలోచించి మాట్లాడటానికి కొంచెం టైము పడుతుందనీ, ఇకనుంచి హిందీలో మాట్లాడేందుకు ప్రయత్నిస్తామనీ ఆయన నిన్న సాయంకాలం యిక్కడ విలేకరులతో చెప్పారు.

—:o:—

గుంటూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ

నూతన అధ్యక్షుడుగా అంకినీడు ప్రసాద్ ఎన్నిక

గుంటూరు, మార్చి 5: గుంటూరుజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడుగా శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు ఎన్నికయ్యారు. సహకారసంఘాల జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ కె. సూర్యనారాయణ సొసైటీ డైరెక్టర్ల ఎన్నికలను నిర్వహించారు. ఈ క్రిందివారు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. శ్రీయుతులు పి. అంకినీడు ప్రసాదరావు, జి. రామస్వామి రెడ్డి, ఆర్. నారపరెడ్డి, డి. శివగంగాధర చంద్రమవులీశ్వరరావు, ఎస్. రత్తయ్య, చావలి సూర్యనారాయణ, వి. శివరామకృష్ణారెడ్డి, డి. పంచయ్య, కె. శివరామయ్యగారలు.

అనంతరం శ్రీ పి. ఎ. ప్రసాదరావుఅధ్యక్షుడుగాను, శ్రీ జి. రామస్వామిరెడ్డి ఉపాధ్యక్షుడుగాను, శ్రీ చంద్రమవులీశ్వరరావు కోశాధికారిగాను ఎన్నికయ్యారు. మార్కెటింగ్ సొసైటీ జిల్లాలో 20 శాఖలతో సాలీనా 5 కోట్ల రూపాయలమేరకువ్యాపారం చేస్తున్నదని జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ సూర్యనారాయణ పేర్కొన్నారు.

చేనేత పరిశ్రమ ప్రస్తుత స్థితి

శ్రీ ప్రగడ కొటయ్య
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్

పరిశ్రమల చేనేత సప్తాహం వచ్చింది. పదిహేనేండ్లుగా ఈఉత్సవములుజరుగుచున్నవి. చేనేత పరిశ్రమయొక్క ప్రాముఖ్యాన్ని ప్రజల కెరుకపరచడం, వారి క్రియా పూర్వకమైన సానుభూతిని సమీకరించడము చేనేత సప్తాహాల ప్రధానోద్దేశ్యాలుగా వున్నాయి. గత పదిహేనేండ్లుగా, అంటే గడచిన మూడు ప్రణాళికల కాలంలోను, చేనేత పరిశ్రమాభివృద్ధికి ప్రణాళికా పథకాలద్వారా నిరంతరాయంగా కృషి జరుగుతున్నట్లు కూడ ప్రజలు గమనిస్తూనే యున్నారు. ఇంతకృషి జరిగినతరువాత చేనేతపరిశ్రమనిజముగానేఅభివృద్ధిపొందియుండవలసినది కాని, నిజపరిస్థితులు హృదయవిదారకంగా పరిణమించాయి. అభివృద్ధి కృషి ఆరంభమైన నాటికంటే నేటి పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారయింది. ఒకవంక అభివృద్ధికృషి జరుగుతుంటే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం కావడం చోద్యంగానే తోస్తుంది. ఇది ఎందుకు జరిగిందో, ఈ సందర్భంలో మనం సమీక్ష చేసుకోవడం అవసరం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమాభివృద్ధికి ఏ టేటా కొంత వ్యయం చేస్తున్నమాట నిజమే కాని, భారీ యంత్ర పరిశ్రమలకు ఇస్తున్న సహాయం, ప్రోత్సాహం దృష్ట్యా చూస్తే ఇది చాల స్వల్పం అని చెప్పక తప్పదు. చేనేత పారిశ్రామికులు స్వయంగా తమ కుటీరాలలో వృత్తి శిక్షణ వంశపారంపర్యా పొందుతూ, స్వయంగా వృత్తి నిర్వహించుకొంటున్నారు. కాని కని విని ఎరుగని రీతిగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అతని వృత్తిమీద పన్నులు వేస్తూ, బట్టల మిల్లుల పోటీ, పవరు మగ్గాలపోటీ అతణ్ని క్రుంగదీస్తున్నాయి. ఈ రెండు విధాలుగా నిస్సహాయుడైన చేనేత పారిశ్రామికుడు దెబ్బలు తింటున్నాడు. మిల్లులు, పవరు మగ్గాలు తనని నాశనం చేస్తున్నాయని చేనేత పారిశ్రామికుడు మొర పెట్టుతూనే యున్నాడు. కాని ప్రభుత్వం ఆలకించడం లేదు. గత రెండు దశాబ్దాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బట్టల మిల్లులను, పవరు మగ్గాలను ప్రోత్సహిస్తూ, పరిరక్షిస్తూ ధనసహాయం చేస్తూ, చేనేత పరిశ్రమ పతనానికి తోడ్పడుతూ యున్నవి. చేనేత పరిశ్రమకు ప్రత్యేకించిన వస్త్రోత్పత్తి రంగంపై మిల్లులు, పవరు మగ్గాలు దాడి చేసి ఆక్రమిస్తూ వుంటే ప్రభుత్వాలు ఈ అన్యాయం అరికట్టక ప్రోత్సహిస్తూవుండటమైనది. చేనేత పరిశ్రమాభివృద్ధికి పథకాలు నిర్వహిస్తూ వుండటమనేది సమన్యయం చేయడానికి వీలులేని పరస్పర విరుద్ధ విషయాలుగా కన్పిస్తూన్నవి. ఒకవంక మిల్లులు, పవరు మగ్గాల పోటీ, మరొక వంక సానుభూతి రహితమైన ప్రభుత్వ విధానాలు ఈ జాతీయ పరిశ్రమకు గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్నవి.

విరుద్ధ విధానాలు

భారతప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు పన్నులు విధానాలు కూడా చేనేత పరిశ్రమకు తీరని సమస్యలు సృష్టిస్తూ వుండడం విచారకరం. చేనేత పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నామని వారు ఒకవంక అంటూన్నా ఆచరణలో మాత్రమందుకు విరుద్ధంగా వ్యవహారం సాగుతున్నది. పవరు మగ్గాలవల్ల బట్టలమిల్లులవల్ల చేనేత పరిశ్రమకు జరుగుతున్న హానిని, ఈ హానినుండి చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించవలసిన అవసరాన్ని భారతప్రభుత్వం చాలకాలం నాడే గుర్తించింది. తత్ఫలితంగా మిల్లు వస్త్రాలపై ఎక్సయిజు పన్నులు విధించడం చేనేతకు ప్రత్యేకంగా కొన్నిరకాల వస్త్రోత్పత్తిని కేటాయించడం జరిగింది. ఈ సంకల్పాన్ని ప్రతిదశలోను మిల్లులు పవరు మగ్గాలు వృధాచేస్తూ చేనేత పరిశ్రమపై నిరంతరాయంగా దాడి జరుపుతున్నాయి. ప్రథమ పంచవర్ష ప్రణాళికకాలంలోనే దేశంలో ఉత్పత్తియైన మిల్లు వస్త్రాలపై గజం 1 కి ఒక కానీ వంతున సెస్సువిధించి ఆ విధంగావచ్చిన వరుమాన్నాన్ని చేనేత పరిశ్రమ, ఖాదీ, కుటీరపరిశ్రమల పునరాభివృద్ధికి ఉపయోగించసాగింది.

ప్రాథమికదశలో ఈ సెస్సుపై సాలీనా 7 కోట్ల రూపాయలు వస్తూవుండేది. నూలుపై చేమగ్గాలు అదనంగా చెల్లిస్తున్న ధరకు పరిహారంగా వుండేటట్లు సీమ్లుట ఈ సెస్సును ఎక్సయిజు పన్నుగా మార్చారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఇతోధికంగా సొమ్ము కేటాయిస్తామన్నారు. సెస్సుపన్నును ఎక్సయిజు పన్నుగా మార్చుసరికి ప్రభుత్వానికి పూర్వం సాలీనా వస్తున్న 7 కోట్ల రూపాయలఆదాయం100 కోట్ల వరకు పెరగడం సంభవించింది. కాని చేనేత పరిశ్రమపై వినియోగించే ధనంమాత్రం క్రమముగా తగ్గు ముఖం పట్టింది. చివరికి ఈ స్వల్ప మొత్తంకూడా చేనేత పరిశ్రామికుల సహాయార్థం, చేనేత సహకార సంఘాల సహాయార్థం కంటే ప్రభుత్వోద్యోగులజీత నాతాల మీదనే ఎక్కువగా వినియోగించసాగారు.

మిల్లువస్త్రాలపై ఎక్సయిజుపన్ను ద్వారా అధికంగా వస్తున్న ఆదాయంతో ప్రభుత్వం తృప్తిపొందక, చేమగ్గాలు వుపయోగించే నూలుపై కూడ ఎక్సయిజు పన్ను విధించింది. ఈ విధంగా చేమగ్గాలు తాము నూలుపై చెల్లించే 25 శాతం అదనపు ధనము పరిహారంగామొదట ప్రవేశపెట్టబడిన ఎక్సయిజు పన్ను ప్రయోజనాన్ని ప్రభుత్వం విస్మరించడం జరిగింది.

రకాల కేటాయింపు

చేనేత పరిశ్రమకు ప్రత్యేకించిన ఉత్పత్తి రకాల విషయం కూడా చివరకు నిష్ప్రయోజనముగా పరిణమించడానికి కూడ బాధ్యత ప్రభుత్వానిదే అంటేతప్పు లేదు. 1950లో ప్రత్యేకంగా, చేనేత పరిశ్రమకు భారత ప్రభుత్వం కొన్ని రకాల వస్త్రోత్పత్తిని కేటాయించి ఈ రకాలు బట్టల మిల్లులు చేయరాదని నిషేధించింది. అయితే మిల్లులు వెలువల వున్న పవరుమగ్గాలకు ఈ నిషేధం వర్తించదు కనుక ఆ రకాలన్ని పవరు మగ్గాలు ఉత్పత్తి చేయడానికి అవకాశం కల్పించింది. అంతేకాక నాలుగు మగ్గాలకు తక్కువగా వున్న పవరు మగ్గాల ఫ్యాక్టరీలను ఎక్సయిజు పన్నునుండి మినహాయింపు చేయించింది. ఈ చర్య ఫలితముగా పెద్ద పెద్ద పవరు మగ్గాల ఫ్యాక్టరీలు, మిల్లులు కూడ చిన్నచిన్న ఫ్యాక్టరీలుగా పరిణమించి ఎక్సయిజు పన్నులను కార్మిక చట్టాల, బాధలను తప్పించుకొన్నవి. ఈ దురాగతాన్ని అశోక్ మెహతా కమిటీవారు కుండబద్దలు కొట్టినట్లు ప్రకటించారని చెప్పారు.

పన్నుల వైషమ్యం

భారత ప్రభుత్వంవారు మిల్లు గుడ్డలపై ఎక్సయిజు సుంకం విధించి అమ్మకం పన్ను విధించవద్దు అని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించడం ఈ అన్యాయ చరిత్రలో ఒక ప్రధాన ఘట్టంగా వున్నది. మిల్లు వస్త్రాలపై అమ్మకం పన్ను విధించకపోవడంవల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చిన నష్టాన్ని తనకు లభించే ఎక్సయిజు పన్నునుండి వాటా ఇచ్చి భర్తీ చేస్తానని కేంద్రప్రభుత్వం చెప్పింది కూడా.

ఇది ఇలా వుండగా మిల్లు తుంపులపై కూడ అమ్మకం పన్ను లేకుండా వుండే ఏర్పాట్లు కేంద్ర ప్రభుత్వం చేస్తూ వాటిపై ఎక్సయిజు పన్ను కూడ మినహాయించింది. ఈ మినహాయింపును అసరా చేసుకొని మిల్లులు తమ ఉత్పత్తిలో చాలాభాగం తుంపులురూపేణా విడుదల చేస్తూ అమ్మకంపన్నునుండి,ఎక్సయిజు సుంకమునుండి ప్రభుత్వానికి చెందవలసిన రాబడి దక్కకుండ చేస్తున్నది.

కేంద్రప్రభుత్వం విధిస్తున్న అమ్మకం పన్ను, ఎక్సయిజు పన్నులు కాక చేనేత పరిశ్రమ వుపయోగించేనూలుపై రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మకం పన్నులువిధిస్తున్నాయి. కొన్నిరాష్ట్రాలలో చేనేత వస్త్రాలపై ఆక్ట్రాయి పన్ను, అమ్మకం పన్ను కూడ విధించారు. పవరు మగ్గాలపై ఉత్పత్తియైన వస్త్రాలమీద మిల్లులు విడుదల చేసే తుంపుల మీద ఎక్సయిజు పన్నులు లేనేలేవు సరికదా రాష్ట్రప్రభుత్వాల అమ్మకం పన్నులు కూడ లేవు, చేనేతపారిశ్రామికులు చాలా కాలంగా చేస్తున్న ఆందోళన ఫలితంగా ఇటీవలనేమిలు తుంపులపై కేంద్ర ప్రభుత్వం నామకః ఎక్సయిజు విధించింది.

మరొక అన్యాయం

చేనేత పరిశ్రమకు మరొక అన్యాయంకూడ జరుగుతున్నది. దిగుమతి అయ్యే ప్రత్తిపై సాలీనా 10కోట్ల రూపాయలకు పైగా ప్రీమియం వసూలు చేస్తున్నారు. ఈ ధనాన్ని బట్టల మిల్లుల ప్రయోజనం కొరకు ఉపయోగిస్తున్నారేగాని అందులో ఒక్క పైస కూడ చేనేత పరిశ్రమాభివృద్ధికి ఉపయోగించడం లేదు. న్యాయానికి ఈ విధి లో ఎక్కువ వాటా చేనేత పరిశ్రమకు చెందవలసినది. దిగుమతి అయ్యేప్రత్తిలో తయారయ్యే సన్న నూళ్లలో ఎక్కువ భాగం చేనేత పరిశ్రమ వుపయోగించుచున్నది. చేనేత పరిశ్రమ ఆ నూలు ఉపయోగిస్తున్న మేరకు ఆ నిధిలో భాగస్వామ్యంపహించవలసివుండగా ఆ అర్హత దానికి లేకుండాచేస్తున్నారు. ఇది శోచనీయమైన పరిస్థితి.

సహాయనిధుల దురుపయోగం

ప్రణాళికల పథకాల క్రింద నిర్దిష్టమైన చేనేత పథకాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర చేనేత పథకాలకు తమ ఇష్టం వచ్చినట్లు మార్పు చేస్తూంటే, ఆ స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వాలకు వున్నదని కేంద్ర ప్రభుత్వం ఆల్ ఇండియా హాండ్లూమ్‌బోర్డు సమర్థిస్తూ చేనేత పరిశ్రమ అభివృద్ధి ప్రణాళిక యథాతథంగా అమలు కాకుండ వుండడానికి దోహదం చేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో రిబేటు పథకం స్థానే అంతకంటే చేనేత పరిశ్రమ అభివృద్ధికి సహాయపడగల ప్రత్యామ్నాయ పథకాలు సూచిస్తూ చేనేత పారిశ్రామికులు ఎంతోకాలంగా చేస్తున్న ఆందోళన మాత్రం ఎవరికీ పట్టలేదు. రిబేటుపథకం కింద పెచ్చించే నిధులు, ప్రాథమిక చేనేతసహకార సంఘాలలో ప్రభుత్వపు వాటా క్రింద పెట్టబడి పెట్టవలసిందనీ, వాటి రిజర్వు నిధులకు కొంత చేర్చవలసిందని, ధుర్బలంగా వున్న సంఘాల సిబ్బంది ఖర్చులు కొంత భరించవలసిందనీ, సంఘాలలో ప్రావిడెంటు ఫండు పథకం అమలు పరచి సభ్యులిచ్చే సొమ్ముకు సమంగా ప్రభుత్వం ఇవ్వాలని కేంద్ర ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు సహకార నూలు మిల్లులు పెట్టుబడులను సమకూర్చడానికి ప్రత్యేకంగా కోఆపరేటివు సెంట్రలు బ్యాంకు నెలకొల్పవలసిందని, సహకార సంఘం నెలవల వున్న చేనేత పరిశ్రమకు పెట్టుబడులు సమకూర్చడానికి ప్రత్యేకంగా ఒక ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నెలకొల్పవలసిందని, చేనేత పారిశ్రామికులు సూచించియున్నారు. అయితే ఇలా ప్రత్యామ్నాయ పథకమేది అమలుపరచకుండా చేనేత వస్త్రాల విక్రయంపై వినియోగదారులకు ఇస్తున్న రిబేటును 1.6.67నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆకస్మికంగా ఆపు చేసినది. ఇలా ఆపు చేయటములో దాదాపు ఒక సంవత్సరముపైగా చేనేత సహకార సంఘములకు ఇవ్వతేలిన 70 లక్షలకు పైగా రిబేటు బకాయిలను నిలిపివేసినది. నిజానికి ఈ ధనం భారత ప్రభుత్వంనుండి రాష్ట్ర ప్రభుత్వం పొందివున్నది కాని ఇతర ప్రణాళిక పథకాలకు కొన్ని వ్యయం చేసి చేనేత పథకాలకు బకాయి పెట్టింది.

ప్రభుత్వ శాఖలకు వినియోగం

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ శాఖలకు కావలసిన వస్త్రంలో 80 శాతం చేనేత సహకార సంఘములనుండి క్రయం చేయాలని నిర్ణయించడం సంతోషదాయకం. ఈవిధానాన్నితరరాష్ట్ర ప్రభుత్వాలుకూడఅనుసరిస్తాయని ఆశిస్తాను. ఇలాగే కేంద్ర ప్రభుత్వం తనవివిధ శాఖలకుకావలసిన వస్త్రాలూ, రక్షణశాఖకు కావలసిన వస్త్రాలు చేనేత సహకార సంఘములనుండి కొనగలరని ఆశిస్తాను. ప్రభుత్వాలు తమకు కావలసిన వస్త్రపు రకాల విషయంలో ఆయా కేంద్ర చేనేత సహకార సంఘాలతో సంప్రదించిన మీదట ఒక విధానం రూపొందించుకొంటే పని సుకరమై చేనేత పరిశ్రమకెంతో సహాయం జరుగుతుంది.

చేనేతవస్త్రాలు ఎగుమతి

సంప్రదాయంగా భారత చేనేత వస్త్రాలను దిగుమతి చేసుకొనే దేశాలలో జాతీయభావాలు పెరిగి ఎక్కడికక్కడ వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చేసుకుంటూవుండడము చేతను జపానువంటి పారిశ్రామికంగా అభివృద్ధి పొందిన దేశాలు తీవ్రపోటీ వల్ల సు చేనేత వస్త్రాల ఎగుమతి వ్యాపారం క్రమం క్రమంగా క్షీణించుచున్నది. అయితే చేనేత వస్త్రాల ప్రత్యేకవిశిష్టతవల్లనూ వాని లోని శిల్పచాతుర్యములోని వివిధ రూపాలుగా ఇంకాకొన్నిదేశాలకుఎగుమతిఅయ్యేఅవకాశం లేకపోలేదు. కేవలం భారతదేశం స్వయంగా ఈ వ్యవహారమంతా నడపడం దుస్సాధ్యం. ఈ కృషిలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర చేనేత సహకార సంఘాల సహకారం కూడ కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి. చేనేత వస్త్రాలు ఎగుమతికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రూపాలుగా కేంద్ర చేనేత సహకారసంఘాలను ప్రోత్సహించవలసివుంటుంది.

రంగులు-రసాయనాలు

చేనేత పరిశ్రమ ఉపయోగించే రంగులు—రసాయనాలు కొన్నిటిపై నూటికి 80 వంతులు దిగుమతి పన్ను విధిస్తున్నారు. అయితే ఇదే రకం రంగులు, రసాయనాలు దేశములో కొన్ని రకాలు ఉత్పత్తిఅవుతున్నాయి. దేశీయపు రకాల మీద కూడ దిగుమతి పన్ను కు సరిసమానంగా ధరలు విధించి అమ్ముతుండడము ఏ విధముగా చూచినా న్యాయం కాదు. దిగుమతి సుంకాలమేరకుదేశీయఉత్పత్తిదారులుతమనరుకులపై ఈవిధంగానిపరీతలాభాలుచేసుకొంటున్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే రంగులు రసాయనాలపై ఈ అదనపు ధర భారం తగ్గించి చేనేత పరిశ్రమ వినియోగంకు ఇవ్వాలి. చేనేత పరిశ్రమకు కావలసిన రంగులు రసాయనములు కేంద్ర చేనేత సహకార సంఘాల ద్వారాప్రాథమిక చేనేత సహకార సంఘాలకు న్యాయము అయిన ధరలకు లభించే ఏర్పాటు ప్రభుత్వము చెయ్యాలి. ఎందుచేతనంటే చేనేత పరిశ్రమ ఉత్పత్తి చేసే వస్త్రాలలో ఎక్కువభాగం రంగు దీరలే కనుక రంగులు న్యాయమయిన ధరకు లభించకపోతే చేనేత పరిశ్రమ మనుగడకే పోనికలుగుతుంది.

నూలు సమస్య

చేనేత పరిశ్రమకు నూలు సమస్య తీరని సమస్య. మిల్లులలో ఒక భాగములో తయారయిన నూలు మరొక విభాగములో ఒట్టగా తయారు అవుతుంది. ఆ నూలే చేనేత పరిశ్రమకులభించేనరికి చిలవలు పోయటము, కట్టలు కట్టడము రవాణా ఇన్సూరెన్సు వర్తకుల లాభాలు, మొదలయిన వ్యయం 25 శాతం అదనంగా పడుతుంది. ఇంత తేడా భరించియంత్రాలతో పోటీపడి చేనేత పారిశ్రామికుడు పనిచేసి పా

విశాఖ సమీపంలో పోర్ట్ హార్బర్

కాకిరాయి ఎగుమతికి నిర్మాణం: పరిశీలనకు జాపనీస్ ఉన్నతాధికారుల రాక

(స్వకీయ విశేషం)

విశాఖపట్నం, మార్చి 5 : 150 నుం టన్నుల సరుకు వహించే నౌకలు ప్రయాణానికి వీలుగా అవుటర్ హార్బర్‌ను నిర్మించటం ద్వారా కైలదిల్లముంది అనువు సమీపాలలో కాకిరాయిని నౌకలకు ఎగుమతి అవకాశాన్ని పరిశీలించవలసిన భారతప్రభుత్వం అటువంపై తొమ్మిదిమంది సభ్యులు గల జపాన్ ఉన్నతాధికారులబృందంబుధవారం ఇక్కడకుచేరింది. ఈ బృందానికి డాక్టర్ సుజో నాయకత్వం వహించారు.

అవుటర్ హార్బర్‌లో విశాఖపట్నం సమీపాన లోని గన్నవరంవద్ద నిర్మిస్తారు.

జాపనీస్ బృందంలోని కొందరు సభ్యులు ఇక్కడి రేవు ఆధికారులతోచర్చలుజరపిన అనంతరం పూనాలోని అవుటర్‌హార్బర్ సమానాన పరిశీలించడానికివెళ్ళారు.వారుమరలయిక్కడకు వస్తారు.బృందంలో రైల్వేరేవులసంబంధించిన నల్గురు సభ్యులు కె. తదేమాషిచోదా జపాన్ జాతీయ రైల్వే) ఆర్. సుక్వోకా, నిప్పాన్‌కెనై ఒకోలో, మిట్సో కంచెని ఎం. సుజిమోటో, (డిప్లోమా లోని జాపనీస్ రాయబార కార్యాలయం), కైలదిల్ల వెళ్ళారు. కాకిరాయిని ఎగుమతి చేసేందుకు రెండవ రైలు మార్గాన్ని నిర్మించే అవకాశాలను ఈ బృందం పరిశీలిస్తుంది వారు వారం రోజులతర్వాత ఇక్కడకు తిరిగివస్తారు

—:o:—

ఆంధ్రలో రైళ్ళ సత్తనడక

లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యురాలు లక్ష్మీబాయి విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 5 రోజుల తరబడి ఆలస్యంతో బాధపడుతున్న మనిషి ఎలా నడుస్తాడో, ఆంధ్రలోని గ్రామాల మీదుగా పోయేరైళ్లు అంత 'నేం'గా నడుస్తున్నాయని, కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీబాయి నిన్న లోక్‌సభలో పేర్కొన్నారు.

[illegible] ప్రసంగిస్తూ, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా చర్య గైకొనకపోవటం వల్ల, చేసిన పాత్రు తాము [illegible] ఆదుకోలేదనుకుంటారని ఆమె [illegible] గొల్పుచున్నారు.

—:o:—

రాజమండ్రి మున్సిపల్ ఎన్నికలు

35 స్థానాలకు 119 మంది పోటీ

రాజమండ్రి, మార్చి 5 — పురపాలక సంఘం ఎన్నికలలో పోటీ చేస్తున్న వారిలో 57 మంది అభ్యర్థులు నిన్న ఉపసంహరించుకొన్నారు. యిప్పుడు 28 వార్డులలోని 35 స్థానాలకు 119 మంది పోటీ చేస్తున్నారు. 15వ వార్డు (జనరల్)కు పట్టణకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. సదాశివరావు పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఎన్నికలు ఈనేలజరుగుతాయి. పోటీ చేస్తున్న వారిలో మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, శ్రీ పోతుల వీరభద్రరావు, శ్రీ నిడమర్తి వెంకటనరసింహం ప్రభృతులు వున్నారు. (స్వ.వి.)

—:o:—

గోరా విడుదల సమస్య

అసెంబ్లీలో శ్రీ సి. వి. కె. రావు ప్రస్తావన

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, మార్చి 5 : 22 రోజుల క్రితం దుబారాకు వ్యతిరేకంగా సత్యాగ్రహం జరిపి అరెస్టుఅయిన గోరా, ఆయన కుటుంబ సభ్యుల పరిస్థితిని గురించి సమాచారం అందజేయగలమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న అసెంబ్లీలో, శ్రీ సి. వి. కె. రావుకు హామీనిచ్చారు.

శ్రీ గోరా, ఆయన భార్య, పిల్లలు గత 22 రోజులుగా నగరాలలోని వివిధ జెయిళ్ళలో నిర్బంధంలో వుంచబడ్డారని, వారిని విడుదల చేయాలని, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు కోరారు.

ఈ విషయంలో సమాచారం తెలుసుకొని సభలో వెల్లడించగలనని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

—:o:—

శ్రీ వెంకట్రాజీ ఏప్రిల్ లో మనిలా ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 5 : ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయి ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రధానార్థిక సమావేశంలో పాల్గొనేందుకు వచ్చేనెలలో మనిలా (ఫిలిప్పీన్స్) సందర్శించ వచ్చునని తెలియవచ్చింది.

ఈ సమావేశంలో [illegible] భూటాన్‌లకు వెడుతున్నా...

మెట్ట రైతులకు పెనహా యింపులు

అదనపు భూమిశిస్తు విధింపు విషయంలో

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, మార్చి 5 : కర్నూలు జిల్లాలో తుంగభద్ర కుడికాల్వ లిఫ్ట్ పథకం క్రింద నీరు పొందుతున్న మెట్ట రైతులకు, కర్నూలు—కుడి కాల్వ లిఫ్ట్ పథకం సాగయ్యే మెట్టభూముల విషయంలోను కడప జిల్లాలో పింఛాదేవి రిజర్వాయర్ పథకం, నాగులదిన్నె చెరువు, దిగువ సాగిలేరు పథకం, పెన్నాలు—కుడివాల్వ పూడిచెరువు మొదలైనవాటిక్రింద సాగయ్యే మెట్టభూముల విషయంలోను, ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు 1967 సెప్టెంబరుచట్టం మూడవ సెక్షన్ లోని ఒకటవ సబ్—సెక్షన్ 1—ఎ క్రింద అదనపు భూమిశిస్తును, అదనపు శిస్తు రూ. 7—50 మినహాయించి, యిప్పటి శిస్తుపై మాటికి నూరు పంటలు విధించి వసూలు చేయాలని రాష్ట్రప్రభుత్వం గెజిట్ ప్రకటనలో తెలియజేసింది.

1967 చట్టంక్రింద భూమిశిస్తును మాటికి నూరు పాళ్ళు పెంచే విషయంలో భూమిశిస్తులో రు. 7—50 అదనపుశిస్తును చేర్చడంవల్ల పట్టాదారులకు ఇబ్బంది కలుగగలదని భావించినందువల్ల, ప్రభుత్వం ఈ మినహాయింపును యిచ్చింది.

—:o:—

మార్చి 12 నుంచి నిరసనవారం

రైతులకు కిసాన్ సమ్మేళన్ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 5 : భూమిశిస్తు [illegible]ధనలను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా [illegible]ంపిస్తున్నందుకు నిరసనగా, మార్చి 12 [illegible]చి నిరసనవారం జరపవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ కార్యవర్గం, కార్యాచరణ సంఘం రైతులకు విజ్ఞప్తి చేశాయి.

ఈ రెండు సంఘాల సంయుక్త సమావేశం గత శుక్రవారంనాడు ఇక్కడ జరగింది.

ఈ నిరసనవారం సందర్భంగా రైతులు సమావేశాలు,ప్రదర్శనలు జరుపుతారు. రెవిన్యూ అధికారులకు మెమొరాండాలను అందజేస్తారు.

శ్రీ జె. చంద్రమౌళిని మొన్నటి సమావేశంలో కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

—:o:—

పదాశివపేలో డాక్టర్ మోడి ఉచిత నేత్ర చికిత్స శిబిరం

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాదు, మార్చి 5 : ప్రముఖ నేత్రవైద్యుడు పద్మభూషణ్ డాక్టర్ ఎం. పి. మోడి మెడిక్ జిల్లాలోని పదాశివపేటలో నేడు తన ఉచితనేత్ర చికిత్సాశిబిరాన్ని ప్రారంభిస్తున్నారు.

పంచాయతీసమితి పాతభవనాలలో ఏర్పాటయ్యే ఈ శిబిరం పదిరోజులపాటుంటుంది. రోగులకు చికిత్సాకాలంలో ఉచిత వసతి భోజన పిఠారాలు వుంటాయి. శ్రీ అనంతరామగౌడ్ అధ్యక్షతన ఒక సహాయసంఘం ఏర్పడింది.

డాక్టర్ మోడి నిన్న యిక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ తన శిబిరాలలో శస్త్రచికిత్సాపాంచే రోగులకు, చికిత్స అనంతరం తగు వైద్యసదుపాయాలు వుండనికొందరు తరచు వ్యక్తంచేసే భయాన్ని ఖండించారు. తమ శిబిరం మరికొన్నతులయిన తగినంత మంది సిబ్బందితోను పరికరాలతోను కూడివున్నదని రాబోవు 200 శస్త్రచికిత్సలుచేయగలిగినప్పటికి మొత్తం అన్ని రోజులను పూర్తిగా శస్త్ర చికిత్సలకే కేటాయించమని రోగుల పట్ల చికిత్సకుముందు,తర్వాతకూడా తగినంత శ్రద్ధ తీసుకొంటామని ఆయన తెలియజేశారు.

రోగిని ఆసుపత్రికి తీసుకొని రావడానికి బస్సులు, ఆసుపత్రిలో రోగి వద్దకు తెచ్చుకొని తన అశయమని, దీనితోనే యిలాంటి సంచార శిబిరాల నిర్మాణ కార్యక్రమాన్ని చేబట్టామని భారత దేశంలోని పరిస్థితులకు ఈ పద్ధతి సరి అయినదని ఆయన అన్నారు.

సహాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. మల్లయ్య నేత్రరోగాలతో బాధపడుతున్నవారు అసంఖ్యాకంగా ఈ శిబిరానికి వచ్చేటట్లు చూడవలసినదిగా జిల్లాపరిషత్ అధ్యక్షునికి వివిధ సమితుల అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.

—:o:—

మలేసియా - సింగపూర్ రక్షణ ఒప్పందం

సింగపూర్, మార్చి 5 : రక్షణ విషయాలపై పరస్పరం సహకరించుకోవాలని మలేసియా, సింగపూర్‌ల మధ్య పారస్పరిక ఒప్పందం కుదిరిందని మలేసియా ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాకు విన్న ఇక్కడ చెప్పారు.

సింగపూర్ ప్రధాని లీకాన్ యూతో 7రోజుల [illegible] జరిగిన అనంతరం [illegible]

రాష్ట్ర వార్తలు

ఆయుర్వేద భవన నిర్మాణం

డా. ఆదంటి లక్ష్మీపతి 90వ జన్మదినోత్సవసభలో నిర్ణయం

విజయవాడ, మార్చి 5 : ఆయుర్వేద భవనాన్ని విజయవాడలో నిర్మించడానికి అవసరమైన పథకం తీసుకొనడానికి, అందుకు ఒక సబ్‌కమిటీని ఏర్పాటుచేయడానికి శ్రీ కవిరాజ మహామహోపాధ్యాయ వియుమహా ఈ రోజు ఇక్కడ ప్రియాకాలపు పౌర్ణమి అండ్ స్టోర్స్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషను ఏలూరు వారు చేసిన సౌజన్య సంఘం సంయుక్త ఆధ్వర్యాన జరిగిన కీర్తి. అదంటి లక్ష్మీపతి 90వ జన్మదినోత్సవ సభలో తీర్మానించారు.

శ్రీ అల్లం రామయ్య అధ్యక్షతనజరిగిన ఈ సభలో కార్యదర్శి శ్రీ అనుగ్రహ నాగభూషణం సభా లక్ష్యాన్ని వివరించారు. శ్రీ కవి రాజమహామహోపాధ్యాయులు స్వాగతం పలికారు. శ్రీ ఆదంటి సుబ్బారావు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీయుతులు మునికిపూడి రామకోటేశ్వరరావు, పుల్లా వంశుల గౌరయ్యవంతులు, సుధాకరశాస్త్రి, కృష్ణారావు, మరుపిళ్ళ శ్రీరాములు, బాబా రామమహాజనూరి, లక్ష్మీ నరసింహారావు, శ్రీరాములరెడ్డి, కోటి సుబ్రహ్మణ్యశాస్త్రి, ఆయుర్వేద భవన అవశ్యకతను నిరూపించి అందుకు పెంబలో పూనుకోవలసిందిగా శ్రీ కవి రాజమహామహోపాధ్యాయులను కోరారు.

డా. రమేష్‌బాబు ప్రసంగిస్తూ డా. లక్ష్మీపతి సేవల ప్రశంసించి వారి పేరుతో ఆయుర్వేద విజ్ఞాన పరిశోధనను, ఆయుర్వేద ప్రచారానికి రెండు అవార్డులు నెలకొల్పాలని సూచించారు. శ్రీ ఎ. గోవిందరాజులు వందన సమర్పణ చేశారు.

జంటనగరాలలో రేషనింగ్

ప్రభుత్వం నిర్ణయంవల్ల నగర కాంగ్రెస్ హర్షం

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, మార్చి 4 హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో రేషనింగ్‌ను తొలగించే విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న "అలోచన"పట్ల హైదరాబాద్ నగర కాంగ్రెస్ సంఘం తన హర్షాన్ని వ్యక్తం చేసింది.

శ్రీ ఎర్రం సత్యనారాయణ అధ్యక్షతనమొన్న జరిగిన కార్యవర్గం సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

మరీర్తు చర్చల అనంతరం, పరిస్థితి పూర్వాపరాలను ఈ ఏడాది వంట పరిస్థితిని పరిశీలించిన పిదప ఆమోదించిన తీర్మానంలో యిలా పేర్కొన్నారు:

"ఆంధ్రప్రదేశ్ అంతటా ఈ ఏడాది పంటలు బాగావండడంవల్ల బియ్యం సప్లయి విషయంలో జంటనగరాలలో వున్న చట్టబద్ధమైన రేషనింగ్‌ను, నెలకు 400రూపాయలకు పైబడి ఆదాయంవచ్చే కార్డుదారుల విషయంలో తొలగించవలసిన"

గడ్డుదెల్లో ధరల పెరుగుదలను నిరోధించడానికి వీలుగా తగినంత పరిమాణాలలో బియ్యాన్ని విక్రయించాలని మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

కార్డులు వున్నవారికి చౌక దుకాణాలద్వారా చింతపండు, మిర్చి, నూనె, వస్త్రధాన్యాలుమొదలైనవాటిని సరఫరాచేసే ధరకు సప్లయి చేయడానికి ఏర్పాట్లు జరగాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

కీలకనాయిలును తగినంతగా దిగుమతి చేసుకోవాలనికూడా కోరారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, మార్చి, 3 : సెలవు మండి తిరిగిరాగానే శ్రీ సి.శ్రీరామభూపాల్‌ను ఆదిలాబాద్ జిల్లా రెవిన్యూ అధికారిగా నియమించారు. సెలవునుండి తిరిగి రాగానే శ్రీ వి. గోవిందరావును సాధారణ పరిపాలనా శాఖలో ఉపకార్యదర్శిగా నియమించారు. శ్రీయుతులు కె. ఎస్. భాస్కరరావు, ఎస్. రామారావుపట్నాయక్,జి.ఉమాపతిశర్మ, ఎం.నరసింహమూర్తులను తూర్పుగోదావరి జిల్లాలో మూడవతరగతి మేజిస్ట్రేటులుగా నియమించారు. కృష్ణా జిల్లాలో శ్రీ పి. క్రిస్టఫర్, శ్రీ పి. ఎస్. జాకబ్‌రాజులను రెండవతరగతి మేజిస్ట్రేట్లుగా నియమించారు. కడప జిల్లాలో శ్రీ సాద్ హుస్సేన్‌ను మొదటి తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

చిత్తూరులో కలెక్టరు పర్సనల్ అసిస్టెంటుగా వున్న డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎం. లూకాను తాడేపల్లిగూడెంలో ఆహార సంస్థ కార్యాలయం మేనేజర్‌గా నియమించటానికై ఆహారమంత్రికు బదిలీ చేశారు.

గుంటూరులోనివిండోమెంట్సుఅసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. హనుమంతరావును కాకినాడ ఎండోమెంట్సు అసిస్టెంటు ఇంజనీరుగా నియమించారు.

సెలవునుండి తిరిగిరాగానే అఫీషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. తురుపల్లప్ప శ్రీ జె. శ్రీరామమూర్తిస్థానే కాకినాడలో అఫీషియేటింగ్ డిప్యూటీపోలీసు సూపరింటెండెంటుగా నియమించారు. శ్రీ జె. శ్రీరామమూర్తిని పిఠాపురంలో శ్రీ వి. వెంకటరమణస్థానే అఫీషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా నియమించారు. శ్రీ వెంకటరమణకు సెలవుమంజూరుఅయింది.

కృష్ణాజిల్లా అసిస్టెంట్ జిల్లా ప్రజా సంబంధశాఖాధికారిగా శ్రీ బి. జగన్నాథరావు స్థానంలో శ్రీ వి. రామలింగారెడ్డిని నియమించారు. శ్రీ బి. జగన్నాథరావును విశాఖపట్నంలో ప్రజా సంబంధశాఖ అధికారిగా నియమించారు.

—:o:—

కొట్టాయం, మార్చి 4 : ఇక్కడకు 30 మైళ్ళ దూరంలో ఒక బస్సు లోయలోపడి ప్రయాణీకులలో ఒకరు వెంటనే మరణించారు. 20 మంది గాయపడ్డారు. వీరిలో [illegible]

గ్రాడ్యుయేట్ టీచర్ల సమస్యలు

కాకినాడ, ఫిబ్రవరి 29 :

కృష్ణాజిల్లా (గ్రాడ్యుయేట్లు) టీచర్ల అసోసియేషను నూతన కార్యవర్గ సమావేశ ప్రారంభోత్సవము ఫిబ్రవరి 25న కాకినాడ ఉన్నత పాఠశాలలో కృష్ణాజిల్లా టీచర్ల గిల్డు ప్రసిడెంటు శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగినది. జిల్లా సెకండరీ స్కూల్ టైచర్స్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రారంభోపన్యాసములో అసోసియేషను గత చరిత్రను క్లుప్తమిస్తూ ఇక ముందు కూడా అదేవిధముగా పని చేయవలెనని కోరారు. తమ సమస్యలు తీసుకుని వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించుటకు తాను కృషి చేసితిని తెలుపుతూ, ఇక ముందుకూడా వారి సమస్యల పరిష్కారమునకు తోడ్పడుదునని వాగ్దానము చేశారు. 1964 సం.నకు ఎల్.టి.ల రెగ్యులరైజేషనుపూర్తి చేసితిమని చెప్పుచు కొత్తగా తీసుకొనిన ఎల్.టి. లను సెలక్టు చేయుటకు గవర్నమెంటు ఉత్తరవుల కొరకు ఎదురు చూస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల తరఫున ఎం. ఎల్. సి.గా రాబోవు ఎన్నికలలో గిల్డు అభ్యర్థి శ్రీ కొల్లూరి కోటేశ్వరరావుగారిని బలపర్చవలసిందిగా ఉపాధ్యాయుల సందర్శిని కోరారు.

శ్రీ కె. సూర్యనారాయణరావు (డెప్యూటీ సెక్రటరీ, జిల్లా పరిషత్, కృష్ణా (మాట్లాడుతూ మారిన సిలబసు దృష్ట్యా ఎల్. టి. ఉపాధ్యాయుల సంఖ్య పెంచవలసిన అవసరము గవర్నమెంటువారు గుర్తించ వలయునని యు, ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా పత్రములు దిద్దుటకు రుసుము పెంచవలసిన అవసరము కలదనియు, ఉపాధ్యాయులు నూతన సిలబసును బోధించుటకు తమ సామర్థ్యమును పెంపొందించుకొనవలెననియు కోరారు.

శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు (ఎడిటరు, తెలుగు విద్యార్థి) శ్రీ వి. ప్రభాకరరావు (సెక్రటరీ, టీచర్సు గిల్డు) ప్రభృతోపాధ్యాయులు (శ్రీ కె. వి. ఎస్. ఎల్. నరసింహారావు శ్రీ తూమాటి కోటేశ్వరరావు గారలు (గ్రాడ్యుయేటు టీచర్ల సమస్యలను వారు చేయవలసిన కృషిని గూర్చి మార్పు చెందిన విద్యా విధానంలో వారి ప్రముఖ పాత్రను గురించి వివరించారు.

సమావేశ ప్రారంభమున అసోషియేషను అధ్యక్షుడు శ్రీ సర్రా వెంకటరత్నం అధితులను ఆహ్వానించి, గ్రాడ్యుయేటు ఉపాధ్యాయుల సమస్యలను సానుభూతితో పరిశీలించమన్న శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు గార్కి, శ్రీ కె. సూర్యనారాయణరావుగార్కి కృతజ్ఞతలు తెలియచేశారు. శ్రీ ఎ. కోటయ్య వందన సమర్పణ చేశారు.

మంగళగిరి పంచాయితీబోర్డు అధ్యక్షునిని ఎన్నిక

మంగళగిరి, ఫిబ్రవరి 22—మంగళగిరి పంచాయితీ సమితి ఎక్స్‌ఒఫీషియో ఆఫీసర్ శ్రీ ఎం. రామారావుగారిచే జరుపబడిన పంచాయితీ సమితి అధ్యక్షుని ఎన్నికకు గుంటూరు తాలూకా హరిజన కాంగ్రెసు నాయకుడు శ్రీ పుల్లాకు శ్రీనివాసరావు శ్రీ దామర్ల మార్కండేయులు పోటీ చేశారు.

శ్రీనివాసరావుకు 12వోట్లు, శ్రీ మార్కండేయులుకు 5 వోట్లు వచ్చినందున శ్రీ శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఈ ఎన్నిక మంగళగిరి పంచాయితీబోర్డు అధ్యక్షుడు శ్రీ ఉదతా వీరాస్వామి మీద తేజడిన అవిశ్వాస తీర్మానం ఆమోదింపబడినందున వచ్చిన కాలిపక్ష ఈ జరిగింది. పంచాయితీకి ఒక హరిజనుడు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడుట ఇదే మొదటిసారి.

రాజమండ్రిలో బ్యాంకుల సిబ్బంది సమ్మె

రాజమండ్రి, ఫిబ్రవరి 29: నిన్నటొక్క రోజు, బ్యాంకులపై సాంఘిక అదుపు చట్టము 36 ఎ.డి నిబంధనల నిరసిస్తూ దేశ వ్యాప్తంగా చేసిన సమ్మె సందర్భంలో యీ పట్టణంలో అన్ని బ్యాంకుల సిబ్బంది కలసి ప్రధాన రావిఫోలో పూలేగింపు జరిపారు. మొరార్జీ దువున్, దువున్ నినాదాలు చేశారు. బ్యాంకు అన్నీ జాతీయం చేయాలన్నారు.

ఎన్ జి. జి.ఓ. హాలులో వేణుగోపాల్ ఆడిటోరియములో సభ జరిపారు. శాసన సభ్యుడు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, అప్పలకొట్టు శ్రీ పైల వరదు వెంకటశాస్త్రి, శ్రీమంథాబాలభాస్కర శ్రీరామశర్మగార్లు, సిబ్బందీ ఆందోళనభయములో వాస్తవమున్నదంటూ వారి కోర్కె బలపరుస్తూ ప్రసంగించారు. (స్వ.వి.)

బందరులో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

బందరు, ఫిబ్రవరి 29 : అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆదేశాను సారం నిన్న ఇక్కడ సమ్మె జేశారు.

ఆంధ్రాబ్యాంకు, ఇండియన్ బ్యాంకులు మాత్రమే మామూలుగా పనిచేశాయి.

ఇండియన్ పోవర్‌సీస్, స్టేటుబ్యాంకు, సేటుబ్యాంకు బజారు బ్రాంచిలలో సిబ్బంది లేనందున బజారు బ్రాంచి పూర్తిగా మూసివేసి పోలీసులు కాపలాకాశారు. స్టేటు బ్యాంకు (ప్రధాన బ్యాంకు) లో అధికారులు మాత్రమే పనిచేశారు. కాష్ వ్యవహారములు తీసుకోవటం నిలిపివేసినట్లు, తెలిపారు.(స్వ.వి.)

బొబ్బిలి బ్యాంకు ఉద్యోగుల సమ్మె

బొబ్బిలి, ఫిబ్రవరి 28: ప్రభుత్వ బ్యాంకులపై ప్రవేశ పెట్టిన సామాజిక అజమాయిషి బిల్లులోని 36ఎ.డి సెక్షన్ రద్దు చేయాలని, బ్యాంకులను జాతీయం చేయాలని కోరుతూ స్థానిక స్టేట్‌బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు ఉద్యోగులు యావన్మంది నేడు సమ్మె జరిపారు. (స్వ.వి.)

తణుకులో మశూచి:

తణుకు, ఫిబ్రవరి 26: తణుకు పట్టణంలో మశూచివ్యాధి 16 మందికి సోకి వారిలో 8 మంది మరణించారు. వాక్సినేషన్ చురుగ్గా సాగడంలేదు. కనీసం ఎలిమెంటరీ స్కూళ్ళలోనైనా పూర్తి చెయ్యలేదు. ఆరోగ్య శాఖాధికారులు పెంటనే చర్య తీసుకుని తగినంత మంది వేక్సినేటర్లనుపంపి పూరంతా టీకాలు వెయ్యడానికి చర్యలు తీసుకోవాలి.

శ్రీశైల క్షేత్రములో శివరాత్రి ఉత్సవాలు

భక్తజన కర్తల కుటీరములకు ప్రారంభోత్సవములు

మార్కాపురం, ఫిబ్రవరి 29: గత సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం కూడా శ్రీశైలక్షేత్రములో యాత్రికుల రద్దీయుండి నప్పటికీ నిశేష వసతులు సూతన కట్టడములు ఎక్కువ చేయుట వలన బస్సుస్థాండు కొంత దూరమున విశాల ప్రదేశమునలో యుంచటమువలన రద్దీ కనుపించలేదు. దేవస్థానము వారికి గత సంవత్సరము మాదిరిగానే టికెట్ల అమ్మకము సుమారు 30,000 రూపాయలు పరకు యుండునని అంచనా. దేవస్థాన ధర్మ కర్తలు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి (అధ్యక్షులు) కసిలవాయి కాశి రామారావు, అనుమోలు శేషగిరిరావు, రంగదాసు, కళ్యాణజీ, యూతం, మహానందిరెడ్డి, పాలవెంకట సుబ్బయ్యగార్లు 22వ తారీఖు నుండి మకాంచేసి ప్రతియొక్క విన్న విషయము వారి పర్యవేక్షణ క్రింద జరిపించారు. శ్రీ వి. కె. రావు (కలెక్టరు) కూడా జిల్లాలోని వివిధ శాఖల సిబ్బందితో ఆరోగ్య, వైద్య సీరు, విద్యుత్ సరఫరా ఏర్పాట్లయందు శ్రద్ధ వహించారు. దేవాదాయ ధర్మాదాయ కమిషనరు శ్రీ కె. వాసుదేవరావుగారు కూడా ముందునుండి పనిచేశారు.

ఈ సంవత్సరం పాలసరఫరా, సాంబారు, పెరుగు పొట్లాలు విక్రయించటం, దేవాదాయ గోపురములపైన వివిధ రంగుల విద్యుత్ దీపముల అలంకారములు ఏర్పాట్లు చేయబడినవి. హాటకేశ్వరము, భీమేశ్వరము లతో ఈ సంవత్సరము విద్యుత్ దీపము లను ఏర్పాటు చేశారు. దీని వలన రాత్రి వేళల కూడా అచ్చటి దేవాలయములు దర్శించే అవకాశము యాత్రికులకు కలిగినది.

చాల కష్టతరమని, సాధ్యముకాదని అనుకున్న శ్రీశైల పర్వతభాగజ్యోతిర్లింగ దర్శనము లింగోద్భవ కాలములో కలిగేటట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భమున, పోలీసు, హోంగార్డు, స్కౌట్సు, సిబ్బందితో వారి పనులు నిర్వహించినందువలన ఆ సమయములో మహాన్యాసపూర్వక అభిషేకములు నిరాటంకముగా జరుగుటయేకాక ప్రముఖులు వుండుటకు కూడా ఆస్కారము కలిగినది.

ఆంధ్రప్రదేశ్‌శాసన సభాపతి, శ్రీ వి. బి. సుబ్బారెడ్డి, సూకారభాషామాత్యులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, ఆటవిశాఖామంత్రి శ్రీ చెంచురామానాయుడు, రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ విటల్‌రావు తదితర ప్రముఖులు లింగోద్భవ కాలమున హాజరైనారు. శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి (సభాపతి) మంత్రులు విజయ భాస్కరరెడ్డి, చెంచురామానాయుడుగారు శివరాత్రి రోజున నూతనముగా నిర్మించిన ధర్మకర్తల మూడు కుటీరములకు ముగ్గురు ప్రారంభోత్సవంచేశారు.

పోలీసు బందోబస్తు, కావలసిన దానికంటే మిన్నగా యున్నట్లు అగుపించివప్పటికీ అనేకమంగా దొంగతనములు జరిగినవి. వీటిలో ఎక్కువగా పాతాళ గంగలోని స్నాన ఘట్టముల దగ్గర యాత్రికుల నగదు, వస్తువులు పోయినవి. కొందరు దొంగలు కొంత పైకమును రక్షాస్థలోపేసి యాత్రికులు తమవేనని తీసుకొన బోవునంతలో వారి నగదు, వస్తువులు పోవటము ఎక్కువగా జరిగినది. ఒక యాత్రికుడు రు. 1000 లు, మరియొక యాత్రికుడు ఒక ట్రాన్సిస్టర్ పోగొట్టుకొన్నట్లు చెప్పారు. పోలీసువారు కేసును నమోదు చేయడము, దొంగలను పోజరు పరచడము కొన్ని కేసులలో జరిగినవి.

రాకపోకల సౌకర్యము లేగినంతగా యుంది. ప్రవేటు బస్సులు, దేవస్థానమువారి బస్సులు, ఆర్. టి. సి. వారి బస్సులు, టూరిస్టు బస్సులు అనేకము వచ్చాయి. మామూలుగా మార్కాపురంనకు మూడు రూపాయలుండే చార్జి సమయస్ఫూర్తిగా అరురూపాయల వరకు వసూలు చేశారు. శ్రీశైలమునుండి మహానందికి 6—50 పైసలుగా 12 రూపాయల వరకు తీసుకొనడము జరిగిందని యాత్రికులు అనుకున్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె

ఈ పట్టణములోని స్టేటు బ్యాంకు మరియు వైశ్యబ్యాంకు, ఉద్యోగులు మొన్నటి నుండి పురవీధుల వెంట పూలేగింపులు జరిపి బ్యాంకుల సమాజిక అజమాయిషీలో బిల్లులోని 36 ఎ—డి నిబంధనను తీసివేయాలని అట్లా లేని యెడల బ్యాంకు కార్మికుల హక్కులు హరించి వేయునని బ్యాంకులు జాతీయము చేయవలయునని నినాదాలు చేశారు. ఈ దినము సై బ్యాంకుల ఉద్యోగులు వారి పనులకు వెళ్ళకుండా సమ్మె చేశారు.

విజయవాడలో బ్యాంకు సిబ్బంది సమ్మె

విజయవాడ, మార్చి 1: విజయవాడలోని కొన్ని బ్యాంకులు ఎక్కువ భాగం సమ్మె రోజున పనిచేసినట్లు, అతి తక్కువ భాగం మాత్రం సమ్మెలో పాల్గొన్నట్లు, పత్రికలో ప్రకటించిన వార్త సరికాదని ఒక్క సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనే 23 గురు సమ్మెలో పాల్గొనగా పనిలో ఉన్నవారు 15 మంది మాత్రమేనని ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ టి. వెంకట్రావు తెల్పి తున్నారు.

హైదరాబాద్, మార్చి 1: ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ మరియు సికిందరాబాద్ నగరములలో ఆంధ్రాబ్యాంకు బ్రాంచీలలో వున్న ఆంధ్రా బ్యాంకుల ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు మొత్తము నూరు మంది యీ రోజు ఆఫీసులకు పోజరయినారని, ఆంధ్రా బ్యాంకు బ్రాంచీలలో వ్యాపార లావాదేవీలకు ఎట్టి ఆటంకము లేకుండా సాగినదని, ఆంధ్రాబ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటేశ్వరశర్మ వ్రాస్తున్నారు.

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్‌ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషనును సంపాదించ నవసిద్ధులగుటకును యిదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు కరదిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి
6, స్ట్రింగర్సు వీధి, మద్రాసు—1.

నెలకు రూ. 750/- మరియు

బహుమతులు సంపాదించుకోండి

మీ విరామ కాలంలో ఫిలిప్ జపాన్ హెడర్ ఆర్ కర్డ్ ట్రాన్సిస్టర్ అమ్మడం చేయండి.

ఉచిత షరతులకు, కాంటిక్ ట్రాన్సిస్టరుకు వ్రాయండి.

GEMINI TRADERS (APT-11)
Post Box 1607, Mad

మార్కెట్ ధరలు

విజయవాడ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందచేసిన తి 5—3—68 వాడు ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేసిన వ్యవసాయ పంటల టోకు ధరలు— పంటల ధరలు—క్వింటాలుఅనగా 100కిలోగ్రాముల లేదా 220 పౌండ్ల పౌనులు నంచి, బస్తాలు, వస్త్రులు మినహా. (ధరలురూ.లు, పైసలలో.

ధాన్యం:

నంబర్లు	55—00
జి. ఇ. బి. 24	55—00
కిచిడి	55—00
నవ్వాలు	55—00
మొవ్వనవ్వాలు	55—00
మొలకొలుకులు	55—00
అక్కుళ్లు	46—00

బియ్యం:

నంబర్లు	—
జి. ఇ. బి. 24	—
కిచిడి	—
నవ్వకృష్ణ కొటుకలు	—
నవ్వాలు	—
మొవ్వనవ్వాలు	—
మొలకొలుకులు	—
అక్కుళ్లు	—

జనవనార:

విజయవగరం	1వ రకం	85—74
	2వ రకం	70—38
	3వ రకం	75—02
ఆముదాలవలస	1వ రకం	—
	2వ రకం	—
	3వ రకం	—
కలకత్తాలో అస్సాంబాట		—

వేరుశనగ కాయలు.

విజయవాడ	86—95
నంద్యాల	—
విజయవగరం	90—00
అనంతపురం	—
చిత్తూరు	90—00
కడప	90—00
ఆముదాలవలస	—
మచిలీపట్నం	80—43
తెనాలి	97—00

వేరుశనగ పప్పు:

చిత్తూరు	128—00
కడప	130—00
విజయవాడ	125—00
నంద్యాల	—
విజయవగరం	132—00
అదోని	—
ఆముదాలవలస	—
ఒంగోలు	—
పార్వతీపురం	137—50

వేరుశనగ నూనె:

	272—00
	270—00
	—
	260—00
	—
	158—90
	—
	—
	—
	285—00

అరికాలు: కందులు:

విజయవాడ	125—00
రాజమండ్రి	125—00
విజయవగరం	125—00
పార్వతీపురం	115—00
ఒంగోలు	—

మినుములు:

విజయవాడ	115—00
రాజమండ్రి	110—00
విజయవగరం	101—00
ఆముదాలవలస	—
పార్వతీపురం	95—00
ఒంగోలు	125—00

పెసలు:

విజయవాడ	110—00
రాజమండ్రి	115—00
గుంటూరు	—
విజయవగరం	103—50
ఆముదాలవలస	—
ఒంగోలు	120—00
పార్వతీపురం	98—00

శనగలు:

విజయవాడ	135—00
గుంటూరు	—
విజయవగరం	150—00

జీడిపప్పు:

మేటపాలెం—అమెరికన్ రకం	1054—54
ఇండియన్	963—63
బద్దలు	772—72
ముక్కలు	600—00

మోరి:

అమెరికన్	911—11
బద్దలు	772—72
ముక్కలు	568—18

బెల్లం—1వ రకం

అనకాపల్లి	142—50
హిందూపురం	160—00
చిత్తూరు	125—00
తాడేపల్లిగూడెం	159—00
తుని	137—50

2—వ రకం:

అనకాపల్లి	120—00
హిందూపురం	140—00
చిత్తూరు	120—00
తాడేపల్లిగూడెం	140—00
తుని	120—00

3—వ రకం:

అనకాపల్లి	111—00
హిందూపురం	120—00
చిత్తూరు	105—00
తాడేపల్లిగూడెం	120—00
తుని	107—50

నువులు—కొమ్ములు:

దుగ్గిరాల	180—50
కడప	145—00

దుంపలు:

దుగ్గిరాల	170—00
కడప	123—00

పచ్చిమిర్చి—లావురకం:

విజయవాడ	25—00
ఏలూరు	—
రాజమండ్రి	19—00

పచ్చిమిర్చి—సన్నరకం:

విజయవాడ	30—00
ఏలూరు	—

నువ్వులు:	ఎర్రవి	నల్లవి
తుని	153—33	133—33

చింతపండు:

హిందూపురం: ఒకటవ రకం	150—00
రెండవ రకం	120—00
చిత్తూరు	140—00
పొగాకు (ఉత్తరాది) విజయవాడ	200—00

నిమ్మకాయలు (1000కి) పెద్దవి:

విజయవాడ	40—00
ఏలూరు	—
తెనాలి	28—00

నిమ్మకాయలు: చిన్నవి;

విజయవాడ	25—00
తెనాలి	17—00

వస్త్రి.

ఆదోని	ముంగారి	—
	పారం	—
	లక్ష్మి	—

ఉల్లిపాయలు:

తాడేపల్లిగూడెం బళ్ళారి రకం	15—00
తాడేపల్లి గూడెం తిరువూర్ రకం)	25—00
చిల్లపాయ	—
హిందూపురం (బళ్ళారి)	22—00
(నాటు)	20—00
కడప బళ్ళారిరకం)	16—35

జొన్నలు:

అనంతపురం— తెల్లవి	—
అనంతపురం— పచ్చవి	—

నెయ్యి.

ఒంగోలు	—
గుంటూరు	—

మిర్చి:

గుంటూరు	1వ రకం	—
	2వ రకం	—
కడప	లావురకం	210—00

పచ్చవి.	1వ రకం	2వ రకం
తుని	160—00	180—00

కొబ్బరి కాయలు (1000కి)

విజయవాడ	కొత్తవి	400—00
	పాతవి	500—00
రాజమండ్రి	కొత్తవి	410—00
	పాతవి	515—00
పాలకొల్లు	కొత్తవి	—
	పాతవి	—

మద్రాసు మార్కెట్

వెండి ధర

మద్రాసు, మార్చి 5.

వెండి కిలోగ్రాం	రు. 528—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 5—35
వెండి లోకల్ సిల్వర్ కిలోగ్రాం	రు. 15 0

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము రు. 16 0

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము రు. 16 0

బంగారం (24 కారెట్లు)

10 గ్రాములు రు. 159 25

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రేటు రు. 264—00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు	112.00
కోరమండల్	116.00

కొబ్బరినూనె

	రు. 85—50
	రు. 85—00
	రు. 85—00

నువ్వుల నూనె

ఆగ్ మార్క్ 17 కిలో	రు. 57—00

చక్కెర

క్వింటాల్ 1కి రు.	370 నుంచి 371—00

వెదురుసరుకు

70 కిలో బస్తా	రు. 38—00

ఆముదం

100 కిలో గ్రాములు	
తిరువత్తూరు	రు. 285—00
పొరుంధర	రు. 265—00

—:o:—

రైల్వే శాఖలో హిందీపరీక్ష

మద్రాసు, మార్చి 4: రైల్వే శాఖలో చేరదలచిన హిందీయేతర వ్యక్తులు హిందీలో ఒక పరీక్షలో ఉత్తీర్ణులు కావాలన్న నిబంధనను పునఃపరిశీలించగలమని దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్, రైల్వేల మంత్రి శ్రీ పూనాచా హామీ యిచ్చారని మద్రాసు కార్మిక మంత్రి శ్రీ ఎస్. మాధవన్ మొన్న యిక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ చెప్పారు.



ఈనెల 2 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ మీరట్‌లో జరిగిన ప్రత్యేక కవాతు సందర్భంగా సిక్ రెజిమెంటల్ సెంటర్‌కు నూతన పతాకమును బహూకరించారు. రాష్ట్రపతి బహూకరిస్తున్న నూతన పతాకమును సిక్ రెజిమెంటల్ సెంటరు ఆఫీసరు కెప్టెను ఇక్బాల్‌సింగ్ స్వీకరిస్తున్న దృశ్యం. రాష్ట్రపతి కుడివైపున రెజిమెంటు కర్నల్ లెఫ్టినెంట్ జనరల్ హర్‌బక్సుసింగ్‌ను చూడవచ్చు

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో 10 గ్రామాలపై వివాదం

ఆంధ్రపై ఒరిస్సాముఖ్యమంత్రి ఆరోపణ

భువనేశ్వర్, మార్చి 5: ఆంధ్రప్రదేశ్—ఒరిస్సా సరిహద్దులోవున్న పది కోటియా గ్రామాల విషయంలో ఉత్పన్నమైన వివాదంపై దేశీయాంగమంత్రి పంపే తుది సమాధానం సంతృప్తికరంగా లేనిపక్షంలో ఆ గ్రామాలపై తమకుగల హక్కును అమలు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ఇతర చర్యలు తీసుకోగలదని ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌దేవ్ శాసన సభకు హామీ యిచ్చారు.

ఈ సమస్యపై నారాయన్ సాహూ (ఎస్. ఎస్. పి.) ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిచ్చే సందర్భంలో ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

కోటియా ప్రాంతగ్రామాలలో గత సార్వత్రిక ఎన్నికలలో రెండు రాష్ట్రాలవారు ఎన్నికల ప్రచారం జరిపినప్పుడు ఈ వివాదం ప్రముఖంగా ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు.

దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈ వివాదంలో జోక్యం చేసుకొనడానికి ప్రయత్నించి ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల రెవిన్యూ బోర్డు సభ్యులు దీనిపై చర్చించి పరిష్కారానికి రాదగునని సూచించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఒరిస్సా ప్రభుత్వం శ్రీ చవాన్ సూచనను వెంటనే ఆమోదించి, తమ వైఖరికూడా ఇదేనని, కాని ఆంధ్రప్రభుత్వమే సంయుక్తచర్చలకు ఒప్పుకోవడంలేదని తాము శ్రీ చవానుకు తెలియపరచామన్నారు.

1936లో ఒరిస్సా రాష్ట్రం ఏర్పాటు చేయాలని విడుదల చేయబడిన ఉత్తర్వులో కూడా సరిహద్దు వివాదాలు ప్రస్తావించబడినవని, సందేహాలేమైనా వుంటే వాటిని సరిచ్చిరించుకొనడం కష్టమైన పని కాదని కూడా దేశీయాంగ మంత్రి చెప్పారని ఈ ప్రతిపాదికపైనే ఒరిస్సా వైఖరి కూడ కలదని శ్రీ సింగ్‌దేవ్ చెప్పారు.

శ్రీ చవాన్ 1967 సెప్టెంబరు 9వ తేదీన ఒరిస్సా ప్రభుత్వానికి లేఖ వ్రాస్తూ, తాను ఆంధ్ర ముఖ్యమంత్రితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నానని, ఈ సమస్యపై త్వరలోనే లేఖ వ్రాయగలనని తెలిపారని, అందుచేత ఆయననుంచి సమాధానం కోసం వేచివున్నామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

దేశీయాంగమంత్రి ఈ వివాదాన్ని పరిశీలిస్తున్నప్పటికీ, ఆంధ్రప్రభుత్వం అధికారులు కోటియావద్ద పోలీసుస్టేషను నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ చర్యనే ఒరిస్సా ప్రభుత్వంకూడా తీసుకోవచ్చునని, ఏదియైనా దేశీయాంగమంత్రి హామీ ఇచ్చినందున ఇటువంటి చర్యలు తీసుకొనడం సమంజసంకాదని తాము అభిప్రాయ పడుతున్నామని శ్రీ సింగ్‌దేవ్ అన్నారు.

—:o:—

కాంగ్రెసు అభ్యర్థి ఓటమి

లక్నో, మార్చి 5: గోష్టి పార్లమెంటరీ నియోజక వర్గంనుంచి వితవాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జార్కండేరాయ్ ఎన్నికైనారు. ఈయనతో పాటు చేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ షియోరాం రాయికి 4500 వోట్లు తక్కువ వచ్చాయి. వితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జయ బహదూర్ మరణం వల్ల ఈ ఉపఎన్నిక జరిగింది,

అమెరికాపై నింద: నాసర్ ఒప్పుకోలు

ఇజ్రేల్ తో యుద్ధంలో తప్పుడుసమాచారం వచ్చిందని ప్రకటన: వాషింగ్టన్ హర్షం

న్యూయార్క్, మార్చి 5: గతఏడాది జూన్‌లో ఆరురోజులపాటు జరిగిన పశ్చిమ ఆసియా యుద్ధంలో ఇజ్రేల్‌దాడులకు అమెరికా విమానాల మద్దతు ఇచ్చినవని తాను లోగడచేసిన ఆరోపణలు పొరపాటని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్‌నాసర్ అమెరికాపత్రిక "లుక్" సంపాదకునికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియ జేశారు. ఈఇంటర్వ్యూ వివరాలను 'లుక్' పత్రిక నిన్న ప్రకటించింది.

లుక్ పత్రిక సంపాదకుడు విలియమ్ ఆట్‌వుడ్ లోగడ గినీ, కెన్యాలలో అమెరికా రాయబారిగా పనిచేశారు.

ఇజ్రేల్ దాడులకు అమెరికా విమానాలు రక్షణగా వచ్చినవని నాసర్ అభిప్రాయపడిన వెంటనే అమెరికాతో దవుత్య సంబంధాలు త్రెంచుకున్నారు. తప్పుడు సమాచారం అందడంతోపాటు అపోహకూడా తమ చర్యకు కారణమని నాసర్ ఒప్పుకున్నారు.

గత యేడాది జూన్ ఆరవ తేదీన ఉదయం అయిదుగంటలకు బోర్డాను రాజధానినుంచి తనకు పోను వచ్చిందని, తమ దేశంమీద(బోర్డాను) 400 విమానాలు ఒకేసారి దాడిచేసినవని పోనులో చెప్పారని, ఆ విషయాన్నే తాము ఒక ప్రకటనలో తెలిపామని, అంతేకాని అమెరికా విమానాలు ఈజిప్టు మీద దాడిచేసినట్లు ప్రకటించలేదని నాసర్ వివరించారు.

"ఆ తర్వాత జార్డాను హోట్‌లైనుద్వారా కొసిగినుతో మాట్లాడుతూ, 'యు.ఎస్.ఎస్. లిబర్టీ' నౌక మునిగిపోతున్న సంఘటనపై దర్యాప్తు జరిపేందుకు రెండు గూడచారి విమానాలు పంపబడినవని చెప్పి, ఆ విషయాన్ని మాకు తెలియజేయవలసిందిగా కోరారు. కోసిగిన్ ఆ విషయాన్ని మాకు తెలియజేశారు.

"అసలు ఆ నౌకపై ఇజ్రేల్ నౌకలే పొరపాటున దాడిచేశాయి. ఆరురోజుల యుద్ధంలో తమ విమానదళం పూర్తిగా ధ్వంసమైందని, సైనిక బలగాలలో 80 శాతం తుడుచుపెట్టుకు పోయినవని ఇప్పటికీ విమానబలంలో ఇజ్రేల్‌దే పైచేయిగా వున్నదని, స్కైహాక్ ఫాంటమ్ జెట్ విమానాలను అమెరికా త్వరలోనే ఇజ్రేల్‌కు అందజేయ గలదని తాము భయపడు తున్నామన్నారు.

ఇజ్రేల్‌తో తాము ముఖాముఖి చర్చలు జరపడానికి ముందు ఆక్రమించుకున్న అరబ్ భూభాగాలను పరతులుగా ఉపసంహరించుకో వాలని ఆయన పునరుద్ఘాటించారు.

అమెరికా హర్షం

వాషింగ్టన్, మార్చి 5: పశ్చిమాసియా యుద్ధంలో ఇజ్రేలుకు అమెరికా విమానాలు సహాయపడినట్లు తాను చేసిన ఆరోపణ పొరపాటని అధ్యక్షుడు నాసర్ ఒప్పుకుని మొన్న చేసిన ప్రకటనపట్ల అమెరికా విదేశాంగశాఖ హర్షం ప్రకటించింది.

నాసర్ ప్రకటన ప్రోత్సాహకరమైన పరిణామమని విదేశాంగశాఖ ప్రతినిధి రాబర్ట్ మెక్లాస్కీ వ్యాఖ్యానించారు.

నంబియార్‌పై దర్యాప్తు పూర్తి

(1 వ పేజీ తరువాయి)

న్యాయశాఖా మంత్రిని తాము కోరగలమని ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

దీనిలో న్యాయశాఖకు పంపించ వలసిన విషయం ఏదీలేదని శ్రీ వానిలాల అన్నారు. పట్టరీత్యా యీ విషయం స్పష్టంగానే ఉన్నదనీ ముఖ్యమంత్రి, సభాపతికూడా న్యాయవాదులే కావడంవల్ల వారు యిప్పుడే జవాబు చెప్ప వచ్చునని కూడా అన్నారు.

తాము న్యాయ శాస్త్రాన్ని యిది వరకే మరిచి పోయామని ముఖ్యమంత్రి అన్నారు. అంతకన్నా ముందే తాము న్యాయ శాస్త్రం మరచి పోయామనీ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

"అయితే మనం శాసన రహిత పరిస్థితిలో ఉన్నామన్నమాట" అని శ్రీ వానిలాల అన్నారు.

శ్రీ ఈశ్వరరెడ్డి, శ్రీ పురుషోత్తమరావు ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, 1967 ఆగస్టులో ఒక పోలీసు సూపరింటెండెంట్‌ను ఒక ఇన్‌స్పెక్టర్‌ను సస్పెన్షన్‌లో ఉంచినట్లు చెప్పారు.

శ్రీ అహ్మద్‌హుస్సేన్ ప్రశ్నకు సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ జవాబిస్తూ ప్రభుత్వం ఇన్‌ఫార్మర్ సంస్థకు నెలకు రు: 1650 చందా కడుతున్నదని చెప్పారు. వ్యాసాలు పంపే యీసంస్థకు చందాఎందుకని సభ్యులు ప్రశ్నించగా యీ విషయం పరిశీలనలో ఉన్నదని మంత్రి చెప్పారు.

భారత్-రష్యా వైమానిక సంస్థల సహకారం పెంపు

ఈవారంలో సమీక్ష

మాస్కో, మార్చి 5: భారత్, రష్యాల అంతర్జాతీయ వైమానిక సంస్థలయిన ఎయిర్ ఇండియా, ఏరోఫ్లోట్‌లమధ్య సహకారానికి 10 సంవత్సరాల క్రిందట కుదిరిన ఒప్పందంపై సమీక్షకు భారత్ టూరిజం మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. సి. దీక్షిత్ నాయకత్వాన ఒకప్రతినిధివర్గం ఈ వారంలో యిక్కడకు రానున్నది.

ఉభయ దేశాలమధ్య ఆర్థిక వాణిజ్య సంబంధాల పెంపుదల కారణంగా రెండు వైమానిక సంస్థలమధ్య సహకారానికి విస్తృత అవకాశం కలదని సోవియట్ వర్గాలవారు విశ్వసిస్తున్నారు. ఈ రెండు వైమానిక సంస్థల మార్గాలను భారత, సోవియట్ యూనియన్ భూభాగాలమీదుగా పొడిగించే అవకాశంకూడా కలదని వారు అన్నారు.

స్వాతంత్ర్య యోధుల స్మారక చిహ్నంగా అండమాన్ జైలు

లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5: అండమాన్ దీవులలోని పోర్టు బ్లెయిర్ జెయిలులోని మూడు భాగాలలోను ఏ ఒక్కదానినైనా స్మారక చిహ్నంగా భద్రపరచాలా లేదా అన్నవిషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ సమర్ గుహ (పి. ఎస్. పి.) ఒక సావధానతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, పోర్టు బ్లెయిర్‌లోని జెయిలును పడగొట్టుతున్నట్లు వార్త వచ్చిందని అన్నారు.

శ్రీ చవాన్ సమాధానమిస్తూ, పోర్టు బ్లెయిర్‌లోని చరిత్రాత్మకమైన జెయిలును, ప్రముఖ పాలకుల నిర్బంధించిన భారత స్వాతంత్ర్య సమరయోధుల స్మారకచిహ్నంగా ఆ జెయిలు టవర్‌ను భద్రపరచాలని భారత ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించినదని అటువంటి మీద స్వాతంత్ర్యయోధుల పేర్లుగల పలుచరాతి ఫలకాలు అమర్చబడతాయని చెప్పారు.

ఈ జెయిలు 1903లో నిర్మ్రతాపరంగా మూడు అంతస్థులుగా నిర్మించబడింది. మధ్యభాగంలో ఎత్తు అయిన టవర్ నిర్మించబడింది. యావజ్జీవ శిక్షలు విధించబడిన వారికోసం యిది నిర్మించబడినప్పటికీ దీన్ని స్వాతంత్ర్య యోధులను నిర్బంధించడానికి కూడా వినియోగించారు.

1945లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ విమానాలు బాంబులు వేసినప్పుడు ఈ జయిల్ బాగా దెబ్బతిన్నది. అప్పుడు జపాన్‌వారు జయిలు భవనం రెండు ప్రక్కలాగల భాగాలను పడగొట్టి కందకాలు పేర్‌బాక్సులు త్రవ్వుకున్నారు. జయిలును పునర్నిర్మించుకున్న తర్వాత భారత ప్రభుత్వ ఇంజనీర్లు జయిలు భవనాలలో చాలా భాగం పనికిరావని తెలిపారు. ఇప్పుడు మూడు భాగాలలో రెండింటిని జిల్లా జయిలుగా వినియోగిస్తున్నారు. మూడవభాగం స్టోరు క్రింద వినియోగించ బడుతోంది.

శ్రీ సమర్‌గుహ సూచనమేరకు పోర్టు బ్లెయిర్ జెయిలును జాతీయ మ్యూజియంగా భద్రపరచాలని ప్రతిపాదనలు అందాయని అడిగారు. ఆ జెయిల్లో నిర్బంధించబడిన పెద్దముంది స్వాతంత్ర్యయోధుల పేర్లుగల బోర్డు ఏర్పాటుచేయడం ప్రతిపాదించి వారిపట్ల గౌరవసూచకంగా జెయిలును స్మారకచిహ్నంగా భద్రపరచాలని కోరారు.

శ్రీ గుహ సూచనలో శ్రీ చవాన్ పాలుపంచుకున్నారని, ఆయన అధ్యక్షతనుండి ఏర్పడిన సమితి సిఫారసులకు సంబంధించిన పత్రికలు కొన్నిటిని ఆయనకు పంపించినట్లు తెలియజేశారు.

రు. 1.03 కోట్ల బంగారం పట్టివేత

తాణా జిల్లాలో పోలీసు కాల్పుల్లో ముగ్గురిమృతి

బొంబాయి, మార్చి 5: రూ. 1.03 కోట్లకు పైగా విలువచేసే బంగారం గత ఆదివారం కస్టమ్సు, కేంద్రవైద్యశాఖ అధికారులు థాణా జిల్లాలోని జాయి గ్రామంలో దాడి జరిపి స్వాధీనం చేసుకొన్నారు. ఒకేదాడిలో యింత పెద్దమొత్తంలో యింత వరకు బంగారం స్వాధీనం చేసుకోవడం జరుగలేదని తెలుస్తోంది.

ఈ బంగారం దొంగరవాణాలో సంబంధంగల ముగ్గురు వ్యక్తులు పోలీసులు జరిపిన కాల్పులలో మృతి చెందారు.

బంగారం స్వాధీనం చేసుకోవడానికి వచ్చిన అధికారుల బృందంపై గ్రామస్థులు దాడి జరిపినట్లు, ఇది తెలిసి సాయుధ పోలీసుబలం అక్కడికి వచ్చి రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు అధికార రీత్యా ప్రకటించ బడింది.

స్వాధీనం చేసుకొన్న బంగారంపై విదేశీ గుర్తులు వున్నవి. దుబాయ్‌నుంచి యీ బంగారం దొంగతనంగా రవాణా చేయబడినట్లు [illegible] తెలుస్తోంది.

వైద్యము

విజయవాడలో హటాత్తుగ భయంవలన ఏర్పడే కంపనము, గుండె ఆగిపోతున్నటు అనిపించడము గుండె వేగంగా, మరియు మందంగా కొట్టుకోవడం, హటాన్మరణమును గూర్చి భయం, ఆత్రుత, గ్లాని వంటి మానసిక వ్యాధులచేతను, అహోరాత్రములో పుట్టిన వాయువు వగైరాలచే బాధపడుచున్నవారు వివరములతో స్వంత చిరునామాకల 15 పైసల పోస్టు కవరు జవాబుకై పంపండి. చిరునామా:

P J.Kuriakose, Puthenp rakal, K zhimattam, kottayam Kerala

ఆంధ్రాయూనివర్సిటి, వాల్తేరు

నెం. ఎ ఎ 1/6826/66 తే.28-2-68

టెండరు నోటీసు

ఆంధ్రాయూనివర్సిటీ కాంపస్ నందు 'నాన్‌రెసిడెంట్ స్టూడెంట్స్ సెంటర్ బిల్డింగ్' పైన రెండుగదుల నిర్మాణమునకు సీలువేసిన టెండర్లు రిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్సిటి, వాల్తేరు వారిచే తేది 4-4-1968 సా: 4 గంటల వరకు కోరబడుచున్నవి. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లను 10/— ఖరీదు క్రింద చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రార్‌వారి నుంచి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,

అసిస్టెంట్ కంట్రోలర్‌ఆఫ్‌పైనాన్స్

14వ చేనేత వస్త్రప్రదర్శనము

స్పెషల్ రిబేటు పతి 1 రూ. పైన 10 పైసలు

3—3—68 నుండి 10—3—68 వరకు.

చేనేత వస్త్రప్రదర్శనము

విజయవాడ ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో జరుగును

* 6—3—68 బుధవారం కార్యక్రమములు *

సా. 7 గం: 'హరిశ్చంద్ర' నాటకము: కనకదుర్గ నాట్యమండలి, విజయవాడ.

ప్రథమ ఆంధ్ర రాష్ట్ర కలప వర్తక మహాసభ 1968

విజ్ఞప్తి

హైదరాబాద్‌లో అమీర్‌పేటలో బాలాజీ టింబరుడిపో ఆవరణతో 1968 మార్చి 11 వ తేదీన మహాసభ జరుపుటకు నిశ్చయించినాము. గౌ. ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిగారు ప్రారంభోత్సవము చేసెదరు. ఆటవీ శాఖామాత్యులైన గౌ. చెంచురామానాయుడుగారు అధ్యక్షత వహించెదరు. మన రాష్ట్ర మంత్రిమండలి సభ్యులు, అందరున్నూ రాష్ట్రములోని యింకా పెద్దలు ఎందరో సభలో పాల్గొనెదరు. కావున అఖిలాంధ్రలోని కలపవర్తకులు, ఫారెస్టు కంట్రాక్టరులు, సామిల్లు వోనర్సు యిదే ప్రత్యేక ఆహ్వానముగా ఎంచి మీరంతా వచ్చి సభలో పాల్గొని జయప్రదము చేయగోరుచున్నాము.

ఇట్లు,

ఆహ్వాన సంఘము

వివరములకు:

కమ్మెల రామకోటేశ్వరరావు

ఉమ్మెత్తాల రమణారావు

కన్వీనర్లు,

బాలాజీ టింబర్ డిపో, అమీర్‌పేట

పోస్ట్ నం. 37675, హైదరాబాద్—38.

AEI లాంపులు ఎక్కువ కాంతితో దీర్ఘకాలం నిలుస్తాయి!



AEI (ఇండియా) రేంజి

జనరల్ లైటింగు సర్వీసు లాంపులు: 15w నుంచి 1500w వరకు
స్వచ్ఛమైన శేక మంచుపొర మారిచిన, సిల్వర్ లైటు మరియు క్లియర్.
ఫ్లూరసెంట్ ట్యూబులు: 2 అడుగులు (20w), 4 అడుగులు (40w),
5 అడుగులు (50w). స్విచ్ మరియు తక్షణం వెలిగేవి. చల్లని లైటు, తెల్లని.
మెర్క్యురీ వేపర్ డిస్చార్జి లాంపులు: 80w నుంచి 400w వరకు
టార్చి & ఫ్లాషు లాంపులు: 2.5v నుంచి 6.2v.
ప్రత్యేక లాంపులు: అలంకరణ, విన్నరకం, కాండిల్, నైట్ మరియు
టియుబ్‌లోర్డులు నిర్మాణం

AEI ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో తెలియదగిన పేరు!

ఎసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
హెడ్ ఆఫీసు: క్రౌన్ హౌస్, 13, రాజేంద్ర నాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1
బెంగుళూర్ . బొంబాయి . కోయంబత్తూర్ . హైదరాబాద్ . జలంధర్ . కాన్పూర్
మద్రాస్ . నాగపూర్ . న్యూఢిల్లీ

JSJA 71

ఆంధ్రప్రదేశ్: ఏజంటు: ఎం. శ్రీనివాసాచార్యులు & కంపెనీ (హైదరాబాద్), 3465, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-3.

డీలర్లు: శేఖర్ & రావు, కాన్వెంట్‌పేట, విజయవాడ. కుసుమ వారనాడ్ ఇంజనీరింగ్ కం., స్టేషన్‌రోడ్, విజయవాడ. సుందరరాజులు & కం, గాంధినగర్, (కో—ఆపరేటివ్ బ్యాంకు వద్ద) నెల్లూరు. నాళం రాజారావు, రాజమండ్రి. మోడర్న్ జనరల్ స్టోర్సు, మైన్ రోడ్, కర్నూలు., కిపన్ ఇంజనీరింగ్ కం., జి.ఎస్.టి.రోడ్, ఏలూరు., గాంధిమిల్‌స్టోర్సు, విజయనగరం., శ్రీ వెంకటరమణ ఎలెక్ట్రికల్స్, టౌన్‌రోడ్, తెనాలి., ప్రభాత్ ఏజన్సీస్, బోస్ రోడ్, తెనాలి., శ్రీరామ మోటార్ & జనరల్ స్టోర్స్, గాంధిబజార్, అనంతపూర్. సిమ్ & కం, హైరోడ్, చిత్తూరు. భారతి ఎలక్ట్రిక్ కం., మెయిన్ రోడ్, నిజామపట్నం., ప్రదీప్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్, రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్., లక్కనీ ఎలక్ట్రికల్ స్టోర్స్, 5—1—756, సుల్తాన్‌బజార్, హైదరాబాద్. సుభాష్ ఎలక్ట్రికల్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్., క్వాలిటీ ట్రేడింగు కంపెనీ రోడ్, హైదరాబాద్., ఈస్టర్న్ ఆంధ్ర ఏజన్సీస్, పీల్కానా, హైదరాబాదు.

Printed and Published for Ngeswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad
Phone: Vijayawada 566 5226